teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక


ములుగు | సంపుటి : 02 | సంచిక : 407 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 20 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## నలంద యూనివర్సిటీలో కొత్త క్యాంపస్‌ను ప్రారంభించిన ప్రధాని



2



# కీచక ఎస్సై



**రివాల్వర్‌తో బెదిరించి లైంగికదాడికి పాల్పడ్డ ఎస్సై**

మరి కొందరిపై వేధింపులకు పాల్పడ్డట్టు విచారణలో వెల్లడి

ఆది నుండి అనేక ఫిర్యాదులు..

లైంగిక దాడిపై సర్కార్ సీరియస్

విచారణ లేకుండానే ఆర్టికల్ 311 ప్రకారం సర్వీసు నుంచి తొలగింపు

ఉత్తర్వులు జారీ చేసిన మల్టీజోన్-1 ఐజీ ఏవీ రంగనాథ్

## "భవానీసేన్" పై శాశ్వతంగా తొలగింపు వేటు

## ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి ఘటన

ప్రజలకు రక్షణగా నిలవాల్సిన ఎస్‌ఐ కీచకుడిగా మారాడు. తన పోలీస్‌స్టేషన్‌లోనే విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్‌పై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆమె ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

జయశంకర్ భూపాలపల్లి, జూన్ 19 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఎస్సైగా పనిచేస్తున్న భవానీసేన్‌ను అదే స్టేషన్‌లో పనిచేస్తున్న ఒక మహిళా హెడ్‌కానిస్టేబుల్‌పై లైంగికదాడికి పాల్పడ్డాడనే ఆరోపణలపై పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. లైంగికదాడిని సీరియస్‌గా పరిగణించిన ప్రభుత్వం ఆయనను డిస్మిస్ చేసింది. ఎస్సై హోదాను అడ్డుపెట్టుకుని పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ఠలను దిగజార్చేలా వ్యవహరించడంతో భవానీసేన్‌పై ఎలాంటి విచారణ లేకుండానే ఆర్టికల్ 311 ప్రకారం

మిగతా 2 లో



## భారీ అజెండాతో మంత్రిమండలి సమావేశం

పరిపాలనకు సంబంధించిన అంశాలు.. సంక్షేమ రంగ నిర్ణయాలు

రైతు రుణమాఫీ, నిధుల సమీకరణపై జరగనున్న చర్చలు

తెలంగాణ బ్యూరో, జూన్ 19 (తీన్మార్ న్యూస్): ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం తెలంగాణ మంత్రిమండలి భారీ అజెండాతో సమావేశం కాబోతోంది. ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాల సమాచారం మేరకు ఈ నెల 21న ఉదయం 11 గంటలకు సచివాలయం వేదికగా కేబినెట్ భేటీ జరగనుంది. పరిపాలనకు సంబంధించిన అనేక అంశాలు, సంక్షేమ

మిగతా 2 లో

## న్యూయార్క్ తరహాలో హైదరాబాద్‌ను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది

హైదరాబాద్ ను మరింత అద్భుతంగా మార్చే దిశగా సర్కార్

నగరాల సరసన హైదరాబాద్‌ను నిలబెట్టాలన్నదే మా సంకల్పం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాఖ్యలు




.. వివరాలు 2లో

## వానాకాలంలో గోదావరికి వరద సూచనలు

మూడు బ్యారేజీల గేట్లు ఎత్తే ఉంచాలన్న ఎన్డీఎస్ఏ

డ్యామ్ సేఫ్టీ రిపోర్టు తర్వాతే కొలిక్కి రానున్న పనుల అంశం

జయశంకర్ భూపాలపల్లి, జూన్ 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో వానాకాలం సీజన్ మొదలైంది. గోదావరికి వరదలు మొదలయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. ఈ వర్షాకాలంలో మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు ఎత్తే ఉంచాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఇదివరకే ఆదేశించింది. మూడు బ్యారేజీల దగ్గర చేపట్టిన రిపేర్లు పూర్తయ్యాక మరోసారి పరిశీలించి ఏం చేయాలనే దానిపై నివేదిక అందజేస్తామని కమిటీ ప్రకటించింది. దీంతో గోదావరి



మిగతా 2 లో



## రాష్ట్రంలో త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

రాబోయే రోజుల్లో పరిశ్రమలకు ఇబ్బంది ఉండదు

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతం

మహిళలకు రూ. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

.. వివరాలు 2లో

## జీహెచ్ఎంసీలో తగ్గుతున్న సిబ్బంది.. పెరుగుతున్న ఇబ్బందులు

రిటైర్డ్ అవుతుండడంతో తగ్గుతున్న ఉద్యోగుల సంఖ్య

పని చేసే వారిపైనే పని భారం

ఔట్ సోర్సింగ్ సిబ్బందితో నెట్టుకొస్తున్న కార్యకలాపాలు





హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ సిటీలోని సుమారు కోటిన్నర మంది జనాభాకు అత్యవసరమైన సేవలందించే జీహెచ్ఎంసీలో రోజురోజుకు సిబ్బంది తగ్గుతూ ఇబ్బందులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా

మిగతా 2 లో



## రహదారులను ప్రమాదరహితంగా తీర్చిదిద్దుతాం

పనుల పురోగతి, స్థితిగతులపై అధికారులతో సమీక్ష సమావేశం

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బుధవారం తెలంగాణ సచివాలయంలో ఉదయం 10 గంటలకు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న జాతీయ రహదారులు, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రోడ్లు, సిఆర్ఐఎఫ్

మిగతా 2 లో



## కేంద్ర మంత్రి పదవి రావడం కరీంగనగర్ ప్రజలు పెట్టిన భిక్ష

నేలకు సాష్టంగ ప్రణామం చేసిన కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్

కరీంనగర్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): తనకు కేంద్ర సహాయ మంత్రి పదవి రావడం కరీంగనగర్ ప్రజలు పెట్టిన భిక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

మిగతా 2 లో

## నీట్ ఆరోపణలపై జూన్ 21న నిరసనలు చేయనున్న కాంగ్రెస్

అభ్యర్థులకు అండగా అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేపట్టనున్న నిరసనలు





.. వివరాలు 2లో



## దేశ రాజధానిలో కొనసాగుతోన్న నీటి సంక్షోభం

నగరం అంతటా నీటి ట్యాంకర్ పంపిణీ కేంద్రాల ఏర్పాటు

కేంద్రాల వద్ద ప్రజలు పెద్ద క్యూలు

2



## వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై మంత్రి కీలక ప్రకటన

త్వరలోనే కొత్త పాలసీని తీసుకు వస్తాం

రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

.. వివరాలు 2లో

# భారీ అజెండాతో సమావేశం కానున్న మంత్రిమండలి



**మొదటి పేజీ తరువాయి**

రంగానికి చెందిన కీలక నిర్ణయాలు, ఉద్యోగులు, ఇరు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకాలు తదితర అంశాలు అజెండాలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అత్యంత ప్రాధాన్యత గల, రాజకీయ సవాళ్ళతో ముడిపెట్టుకుని ఉన్న అంశం రైతు రుణమాఫీ, నిధుల సమీకరణపై సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో అనుసరించాల్సిన విధానాలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, ఇదివరకున్న మార్గదర్శకాలు తదితర అంశాలపై సీఎం రేవంత్ తమ మంత్రివర్గ సహచరుల అభిప్రాయం తీసుకోనున్నారు. అలాగే పదేళ్ల గడువు ముగిసిన నేపథ్యంలో విభజన సమస్యల పరిష్కారం దిశగా మంత్రిమండలి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నాయి. చట్టంలోని 9వ, 10వ షెడ్యూల్ సంస్థల విభజన అడ్డంకులకు పరిష్కార మార్గం చూపనున్నారు. విద్యుత్ ఒప్పందాలు, కాళేశ్వరం అక్రమాలపై చర్చించనున్నారు. ఈ రెండు అంశాలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జ్యుడీషియల్ కమిషన్ల విచారణ, ఇప్పటికే ఇచ్చిన ప్రాథమిక నివేదిక అంశాలపై కూడా చర్చ జరగనుంది. ప్రభుత్వోద్యోగుల పీఆర్సీ, డీఏ, ఇతర సమస్యలపై కూడా చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. తాజాగా సీఎం ప్రకటించిన నూతన విద్యా విధానంపై కేబినెట్ చర్చించనుంది. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలపై ఎన్డీఎస్ఏ మధ్యంతర నివేదికపై చర్చించి, మరమ్మతులు, తదుపరి కార్యాచరణలపై నిర్ణయం తీసుకోనున్నట్లుగా సమాచారం.

**రుణమాఫీ నిధుల సమీకరణ ప్రధానం**

రుణమాఫీకి అవసరమైన నిధుల సమీకరణ, లబ్ధిదారుల ఎంపిక విధానం, రుణమాఫీకి సంబంధించి కటాఫ్ తేదీ నిర్ణయం, మహారాష్ట్ర పర్యటనలో అధ్యయనం చేసిన అంశాలపై విశ్లేషణ తదితర అంశాలపై కేబినెట్ అజెండాలో ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లా పర్యటనల అజెండాపై కూడా మంత్రిమండలిలో చర్చించి తేదీలను ఖరారు చేసే అవకాశం ఉంది. రైతు రుణమాఫీపై కూడా మంత్రిమండలి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. ఇటీవల ఎన్నికల సందర్భంలో ప్రజలకు హామీ ఇచ్చినందున, ఆగస్టు 15వ తేదీ నాటికి రుణమాఫీ చేసి తీరాల్సిందేనని సీఎం, మంత్రులు పదేపదే చెబుతున్న నేపథ్యంలో దానికోసం నిధుల సమీకరణ, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. సుమారు 42 లక్షల మంది రైతులకు రుణమాఫీకి సుమారు రూ.32,000 కోట్ల నిధులను ఎలా సమకూర్చుకోవాలన్న అంశంతో పాటు దానికి సంబంధించి విధి, విధానాలపై అధికారులకు మంత్రివర్గం దిశానిర్దేశం చేసే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. రాష్ట్ర ఆదాయం పెంచుకునేందుకు వనరుల సమీకరణ, ప్రత్యామ్నాయ, నూతన మార్గాల అన్వేషణపై కేబినెట్ చర్చించనుంది.

**రాష్ట్రాల మధ్య అపరిష్కృత అంశాలపై కీలక నిర్ణయం**

రాష్ట్ర పునర్విభజన జరిగి పదేళ్లు పూర్తి అవుతున్న తరుణంలో పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్‌లో చర్చించనున్నట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే వివిధ శాఖలు అధికారులు పలు అంశాలపై ని వేదికలు సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా నేడు జరిగే కేబినేట్‌లో ఎపి, తెలంగాణ విభజన వివాదాలపై మంత్రివర్గం చర్చించనుంది. రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ధాన్యం పెంపు మార్గాలపై సమావేశంలో చర్చించనుంది. పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లోని వందకుపైగా ఆస్తుల విభజన, హైదరాబాద్‌లో ఎపికి కేటాయించిన భవనాల స్వాధీనం, బకాయిల వివాదాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వీటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేస్తున్న ఆర్థిక శాఖ కేబినెట్ ముందు పెట్టనుంది. ఎపితో చర్చించేందుకు కమిటీ ఏర్పాటు చేసి కొన్ని అంశాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

**ధాన్యం కొనుగోళ్లు, చెల్లింపులపై**

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ, రైతులకు చెల్లింపులు, ఖరీఫ్ పంటల సాగు, పెట్టుబడి నిధుల అంశంపై కూడా కేబినెట్ సమీక్షించనున్నట్టుగా తెలుస్తోంది. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు, ప్రాసెసింగ్, నష్టం తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. రానున్న ఖరీఫ్ పంటల ప్రణాళికపై కూడా కేబినెట్‌లో చర్చ జరుగనున్నట్టుగా తెలిసింది. విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు అవగాహన కార్యక్రమాలపై చర్చించే అవకాశం ఉంది.

# రహదారులను ప్రమాదరహితంగా తీర్చిదిద్దుతాం

**మొదటి పేజీ తరువాయి**

రోడ్లు, రూరల్ రోడ్స్, మెడికల్ బిల్డింగ్స్, రాష్ట్ర రహదారులు, ఆర్ఓబీ/ఆర్యూబీల నిర్మాణాలతో పాటు బ్లాక్ స్పాట్ల రిపేర్లకు సంబంధించి వివిధ దశల్లో కొనసాగుతున్న పనుల పురోగతి, వాటి స్థితిగతులపై ఉన్నతాధికారులతో విభాగాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఇటీవల కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే ఎన్ హెచ్ 65 రోడ్డులో తరచూ రోడ్డు ప్రమాదాలకు కారణాలపై అధికారులతో సమావేశమై చర్చించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్–విజయవాడ రహదారిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. హైవేపై రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న 17 బ్లాక్ స్పాట్ ఏరియాలను అధికారులు వివరించారు. చౌటుప్పల్, పెదకాపర్తి, చిట్యాల, కట్టంగూర్, ఇనుపాముల, టేకుమట్ల, జనగామ క్రాస్ రోడ్స్, ఈనాడు జంక్షన్, దురాజ్ పల్లి జంక్షన్, ముకుందాపురం, ఆకుపాముల, కొమరబండ క్రాస్ రోడ్స్, కటకం గూడెం, మేళ్ల చెరువు, శ్రీరంగాపురం, యాక్సిడెంట్స్ రోడ్డు జరుగుతున్నది. బ్లాక్‌స్పాట్‌ల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చర్చించారు. వెంటనే సైన్ బోర్డులు, వేగ నియంత్రణ వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డుపై కొన్ని చోట్ల ఆరు లైన్ల నిర్మాణం, జంక్షన్ల అభివృద్ధి, అండర్ పాస్ ల నిర్మాణం, సర్వీస్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రమాదరహిత రహదారులుగా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చే సూపర్ గేమ్ ఛేంజర్ ఆర్ఆర్ఆర్ అని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. ఆర్ఆర్ఆర్‌ను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై మంత్రి కీలక ప్రకటన



ఖమ్మం, జూన్ 19 (తీన్మార్ న్యూస్): జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. బుధవారం ఖమ్మంలో ఏర్పాటు టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన రాష్ట్రంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే కొత్త పాలసీని తీసుకు వస్తామని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల కీలక పాత్రను పోషించారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పడికట్టు పదాలతో సమస్యలు తీరుస్తామంటూ హామీలు ఇచ్చారే గాని ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన రావడానికి జర్నలిస్టులు కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సంబంధించి కోర్టులో కేసు వల్ల ఆగిపోయాయని, ఏడాది క్రితమే ఆ కేసు క్లియర్ అయినా కూడా గత ప్రభుత్వం ఇప్పటివరకు వారికి ఇళ్లస్థలాలను ఇవ్వలేదన్నారు.

# కీచక ఎస్సై





**మొదటి పేజీ తరువాయి**

సర్వీసు నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్టు మల్టీజోన్-1 ఐజీ ఏవీ రంగనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాళేశ్వరం పాత పోలీస్ స్టేషన్ బిల్డింగ్‌లో రెండో అంతస్తులో ఎస్సై నివసిస్తుండగా, గ్రౌండ్‌ఫ్లోర్‌లో మహిళా కానిస్టేబుల్ నివాసం ఉంటున్నారు. ఒంటరిగా నివసిస్తున్న ఆమెను ఎస్సై పలుమార్లు లైంగిక వేధింపులకు గురిచేయగా తీవ్రంగా ప్రతిఘటించినట్లు, ఎస్సై భార్య ఇంట్లో లేని సుమారు పది రోజులు ఆమెను టార్చర్ పెట్టాడని, ఇంట్లో ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో బెదిరించి లైంగికదాడికి పాల్పడినట్లు, మరో రోజు తాను బాత్రూంలో కింద పడ్డానని సదరు కానిస్టేబుల్‌కు ఫోన్ చేసి పిలిచి రివాల్వర్‌తో బెదిరించి లైంగికదాడికి పాల్పడ్డాని, విషయం బయటకు చెప్తే చంపేస్తానని బెదిరించడంతో ఇంతకాలం వెలుగులోకి రాలేదని తెలియచేశారు. కాగా ఎస్సై తరచూ వేధింపులకు గురి చేస్తుండటంతో విసిగిపోయిన బాధితురాలు చివరకు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావును విచారణ అధికారిగా ఎస్పీ కిరణ్ ఖరే నియమించారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి ఎస్సైని అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు. బాధితురాలితోపాటు స్టేషన్‌లోని మరి కొందరు సైతం ఎస్సై వేధింపులకు పాల్పడినట్టు విచారణ అధికారికి వివరించారు. కాళేశ్వరంలో మరో ఇద్దరిని, అన్నారంలో ఒక మహిళను సైతం ఎస్సై లైంగికంగా వేధించినట్టు ఫిర్యాదుచేశారు. దీంతో ఎస్సై భవానీసేన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని భూపాలపల్లి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఎస్సై ఎవరికీ చెప్పకుండా కారెక్కి వెళ్లిపోయేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకుని తీసుకొచ్చి విచారణ జరిపినట్టు తెలిసింది. కాగా ఎస్సైపై లైంగికదాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద 449, 376(2), 324, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి భూపాలపల్లి కోర్టులో హాజరుపరచగా, జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. నిందితుడిని పరకాల సబ్ జైలుకు తరలించారు.

**ఆదినుంచీ ఇదే తీరు**

ఎస్సై భవానీసేన్ తీరు ఆదినుంచీ వివాదాస్పదమే. పని చేసిన ప్రతి చోటా ఫిర్యాదులే. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన ఎస్సైగా పనిచేసిన సమయంలో ఒక మహిళపై లైంగికదాడికి ప్రయత్నించగా ఉన్నతాధికారులు కేసు నమోదు చేశారు. కాళేశ్వరంలో ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఒక ఖద్దరు నేత అండదండలతో ప్రతి ఒక్కరినీ ఏదో రకంగా వేధింపులకు గురిచేసినట్టు ఆరోపణలున్నాయి. అందరితోనూ దురుసుగా ప్రవర్తించేవాడు. తనకు పెద్దల అండ ఉన్నదంటూ సదరు ఖద్దరు చొక్కా పేరు చెప్పుకుని మరీ దందా నడిపించాడు. కాళేశ్వరానికి చెందిన ఒక వ్యక్తి 'సింగం-3' అనే పేరుతో ఇచ్చిన తన ఫొటోను సీటు పక్కనే సినిమా హీరో ట్కస్టైల్లో పెట్టుకునేవాడని చెప్పుకుంటున్నారు. ఆటో డ్రైవర్ దగ్గరి నుంచి కాంట్రాక్టర్ల వరకు నెలవారీ మామూళ్లు ముట్ట జెప్పుకోవాల్సిందే.

ఎస్ఐ భవానీ సేన్‌పై గతంలో తన పదవిని ఉపయోగించుకుని మరో ముగ్గురు మహిళా కానిస్టేబుళ్లపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. లైంగిక వేధింపుల ఆరోపణలపై 2022 జూలైలో ఆసిఫాబాద్ జిల్లాలో అతనిపై గతంలో కేసు నమోదైంది. అనే అంశంపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు.

# న్యూయార్క్‌తరహాలో హైదరాబాద్‌ను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది

హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్), మెట్రో రైలు విస్తరణతో హైదరాబాద్ మరింత అద్భుతంగా తయారవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాము దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడటం లేదని, ప్రపంచంలో పేరొందిన నగరాల సరసన హైదరాబాద్‌ను నిలబెట్టాలన్నదే తమ సంకల్పమని చెప్పారు. తెలంగాణ నుంచి అమెరికాలో ఉంటున్న, అక్కడికి వెళ్లొస్తున్నోళ్ల సంఖ్య పెరిగిందని అందుకే న్యూయార్క్‌తరహాలో హైదరాబాద్ ను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. సెక్రటేరియెట్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కుష్ మన్ అండ్ వేక్ ఫీల్డ్ సంస్థ ఆసియా పసిఫిక్ సీఈవో మాథ్యూ భౌ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్ గ్లోబల్ సిటీగా వృద్ధి చెందుతున్న తీరు, నగరంలో వివిధ రంగాల విస్తరణపై చర్చించారు. దేశంలో శరవేగంగా హైదరాబాద్ వృద్ధి చెందుతున్నదని వేక్ ఫీల్డ్ ప్రతి నిధి బృందం పేర్కొంది. ఈ సందర్భంగా తమ స్టడీ వివరాలను పంచుకుంది. గత ఆరు నెలల్లో రియల్టీతో పాటు లీజింగ్, ఆఫీస్ స్పేస్, నిర్మాణ రంగం, రెసిడెన్షియల్ స్పేస్ లోనూ హైదరాబాద్ గణనీయమైన వృద్ధి నమోదు చేసిందని తెలిపింది. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలకు సంబంధించి ప్రతి ఆరు నెలలకోసారి ఇచ్చే తమ నివేదికను జులై నెలాఖరులో విడుదల చేస్తామని వెల్లడించింది. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో త్వరలో కొత్త విద్యుత్ పాలసీ



హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కొత్త విద్యుత్ పాలసీని ప్రవేశపెట్టనుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రాబోయే రోజుల్లో పరిశ్రమలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. బుధవారం హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకర్లకు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందదని అన్నారు. నిరుపేదలకు, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు రాకతో తెలంగాణ రూపు రేఖలు మారిపోతాయని చెప్పారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో తెలంగాణ దేశంతో పోటీ పడనుందని అన్నారు. అప్పులు చేసి సంపద సృష్టిస్తామని, దానికి సంక్షేమ పథకాలకు ఖర్చు చేస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. వ్యవసాయం, ఫార్మా, స్థిరాస్తి రంగాలకు త్వరితగతిన రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లను ఆయన కోరారు. వ్యవసాయ రంగానికే రాష్ట్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. వ్యాపార రంగం అభివృద్ధిలో బ్యాంకులది కీలక పాత్ర అని అన్నారు. బ్యాంకులు ప్రాధాన్యత రంగాలకు ఇచ్చే రుణ పరిమితిని సాధించడం సంతోషకరమన్నారు. దేశంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని అన్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు డిమాండ్ రాబోతుందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యమిస్తామని విక్రమార్క వివరించారు.

ఆయిల్‌పామ్ సాగుకు సహకరించాలె: వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు బ్యాంకర్లు సహకరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో ఆయిల్ పామ్ పండిస్తున్నారని చెప్పారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు బ్యాంకులు రుణాలు పెంచాలని తెలిపారు. దశాబ్దాలుగా రైతే రాజు అంటున్నామని, కానీ బ్యాంకు గణాంకాలు చూస్తే భయం వేస్తోందని పేర్కొన్నారు. బహుళజాతి, ఇన్‌ఫ్రా కంపెనీలకు వేల కోట్ల రూపాయిలు రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు రుణాలు ఇవ్వడానికి మాత్రం బ్యాంకులు వెనకడుగు వేస్తున్నాయన్నారు. పెద్దలకు ఒక న్యాయం పేదలకు మరో న్యాయం ఉండకూడదని చెప్పారు. నిబంధనల ప్రకారమే బ్యాంకర్లు వ్యవహరించాలని సూచించారు.


# వానాకాలంలో గోదావరికి వరద సూచనలు

**మొదటి పేజీ తరువాయి**

వరదకు అడ్డుగా నిర్మించనున్న జియో ట్యూబ్స్ పనులు చేయడానికి సర్కారు ఇంజినీర్లు వెనకా ముందు ఆలోచిస్తున్నారు.

**బ్యారేజీల దగ్గర కొనసాగుతున్న రిపేర్లు**

నేషనల్ డ్యామ్‌సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) ఆదేశాల మేరకు భూమిలోకి కుంగిన మేడిగడ్డ బ్యారేజీ దగ్గర రాష్ట్ర ప్రభుత్వం రిపేర్లు చేయిస్తోంది. దీంతో పాటు బుంగలు పడిన అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద కూడా రిపేర్లు నడుస్తున్నాయి. మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన 7వ బ్లాక్‌లోని 19 పిల్లర్‌కు వచ్చిన క్రాక్‌లను ఇంజినీర్లు సిమెంట్ గ్రౌంటింగ్ చేసి ఫిలప్ చేశారు. క్రాక్‌లు బయటికి కనిపించకుండా పనులు చేశారు. బ్యారేజీలో మొత్తం 84 గేట్లు ఉండగా ఇది వరకే 83 గేట్లను ఎత్తారు. మిగిలిన 20వ నంబర్ గేట్ ఎత్తడానికి వీలు కాకపోవడంతో కట్ చేసి గేట్‌నే తొలగిస్తున్నారు. ఏడో బ్లాక్‌లో మొత్తం 210 మీటర్ల పొడవునా భూమిలోకి వేయాల్సిన షీట్ ఫైల్స్ పని 80 శాతం పూర్తయ్యింది. బ్యారేజీ అప్, డౌన్ స్ట్రీమ్‌లలో కొట్టుకుపోయిన సీసీ బ్లాక్‌లను సిమెంట్, ఇసుక మిక్చర్‌తో కలిపి ఫిలప్ చేస్తున్నారు. పిల్లర్ల ముందు కుంగిన బేస్ మెంట్‌పై సిమెంట్ లేయర్ వేసి లెవెల్ చేశారు. ఏడో బ్లాక్‌లోని 19,20,21 పిల్లర్ల మధ్యలో ఏర్పడిన నేల బొయ్యారాన్ని సిమెంట్, కెమికల్ కాంక్రీట్‌తో పూడుస్తున్నారు. అన్నారం బ్యారేజీ దగ్గర కూడా రిపేర్లు దాదాపు పూర్తి కావచ్చాయి. కానీ, సుందిళ్ల బ్యారేజీ దగ్గర రిపేర్లు చాలా ఆలస్యంగా మొదలయ్యాయి. ఈ నెల 7న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సుందిళ్ల బ్యారేజీ పరిశీలించినప్పుడు కూడా అక్కడ రిపేర్లు మొదలు



కాలేదు. మంత్రి ఆగ్రహం వ్యక్తం చేయడంతో పనులు మొదలుపెట్టారు. ఈ సారి గోదావరి వరదలు వచ్చేనాటికి ఇక్కడ రిపేర్లు పూర్తయ్యే అవకాశాలు కన్పించడం లేదు.

**అన్నారం, సుందిళ్ల దగ్గర వాటర్ లిఫ్టింగ్ ఎట్లా?**

మేడిగడ్డ బ్యారేజీ గేట్లు తెరిచి ఉంచినప్పటికీ ఈ సారి జియో ట్యూబ్స్ వేసి వరదను కన్నెపల్లి పంప్‌హౌస్‌లోకి మళ్లించి వాటర్ లిఫ్ట్ చేయాలని ఇంజినీర్లు భావించారు. దీని కోసమే గోదావరిలో వరదకు అడ్డంగా జియో ట్యూబ్స్ పనులు చేయాలని అనుకున్నారు. మేడిగడ్డ దగ్గర లిఫ్ట్ చేసిన నీళ్లు అన్నారం బ్యారేజీలోకి, అన్నారం దగ్గర లిఫ్ట్ చేసిన వాటర్ సుందిళ్ల బ్యారేజీలోకి పోతున్నాయి. కేవలం మేడిగడ్డ బ్యారేజీ దగ్గర మాత్రమే జియో ట్యూబ్స్ వేసి వాటర్ లిఫ్ట్ చేస్తే ప్రయోజనం ఉండదని ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్నారు. ఈ సారి వానాకాలంలో మేడిగడ్డ బ్యారేజీతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీ గేట్లన్నీ తెరిచే ఉంచాలని ఎన్‌డీఎస్ఏ ఆదేశాలున్నాయి. దీనివల్ల మేడిగడ్డ బ్యారేజీ నుంచి లిఫ్ట్ చేసిన నీళ్లు తిరిగి కిందికే వెళతాయంటున్నారు. అన్నారం, సుందిళ్ల పంప్‌హౌస్‌లలో వాటర్ స్టోరేజీ లేని కారణంగా పంప్‌హౌస్ దగ్గరికి బ్యాక్ వాటర్ చేరుకోదని చెబుతున్నారు. దీనివల్ల కేవలం కాళేశ్వరం ప్రాజెక్ట్ నీళ్లను మేడిగడ్డ బ్యారేజీ నుంచి ఎత్తిపోసినట్లు మాత్రమే అవుతుందని, ఎల్లంపల్లి బ్యారేజీ వరకు లిఫ్ట్ చేస్తేనే ఆయకట్టు పంట పొలాలకు కాళేశ్వరం నీళ్లు అందినట్లు అవుతుందంటున్నారు. కాబట్టి మూడు బ్యారేజీల దగ్గర రిపేర్లు కంప్లీట్ చేశాక ఎన్‌డీఎస్ఏ ఎక్స్‌పర్ట్ టీమ్ నివేదికను బట్టి జియో ట్యూబ్స్ వర్క్స్ మొదలుపెట్టే అవకాశం ఉంటుందని నిపుణులు చెప్తున్నారు. దీంతో ఈ సారి వానాకాలం కంప్లీట్ అయ్యాకనే జియో ట్యూబ్స్ పనుల విషయంలో ముందుకు వెళ్తామని ఇంజినీర్లు అంటున్నారు.

# ములుగులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తాం

**సీతక్క చొరవతో విజయవంతమైన మెగా జాబ్ మేళా**
**పిల్లలు తల్లి తండ్రులకు భారం కాకూడదు**
**యువతీ యువకులకు సద్వినియోగం చేసుకోవాలి**
**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**
**ఎంపికైన నోరుద్యోగులకు నియామక పత్రాలు అందించిన మంత్రి**







ములుగు, జూన్ 19 (తీన్మార్ న్యూస్): బుధవారం ములుగు మండలంలోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో మంత్రి సీతక్క చొరవతో 52 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మరియు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శభరిష్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ లు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ఎక్కడ చూసిన నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక కన్న తల్లీ తండ్రులకు భారంగా కాకూడదు అనే ఉద్దేశంతో ఈ యొక్క మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ య-ువకులు సద్వినియోగం చేసుకోవాలని మనల్ని గుండెల మీద పెంచి పోషించిన తల్లీ తండ్రులకు ధైర్యంగా మీ కాళ్ళ మీద మీరు నిలబడి ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని ములుగు వెనకబడిన జిల్లా అని ఎవ్వారి నోట వినపడకూడదు అని ములుగును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే భాధ్యత నాదని త్వరలోనే ములుగు జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకుల కు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ డాక్టర్ శాభరిష్ మాట్లాడుతూ మేము నిరుపేద కుటుంబంలో పుట్టిన మా తల్లీ తండ్రులు కష్ట పడి మమ్ముల చదివించారు అని తల్లీ తండ్రులకు పిల్లలు భారం కాకూడదు అని ఎక్కడ పని చేసిన ఇష్టపడి పని చేయాలని ఎంత జీతం అని కాకుండా మనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మీ యొక్క అవకాశాలను మెరుగుపర్చుకోవాలని ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన మంత్రి వర్యులు సీతక్కకి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ ఇంతటి గొప్ప కార్యక్రమాల్లో మేము భాగస్వామ్యం కావడం సంతోషమని వారు అన్నారు.

## నలంద యూనివర్సిటీలో కొత్త క్యాంపస్ ను ప్రారంభించిన ప్రధాని

న్యూ ఢిల్లీ, జూన్ 19 (తీన్మార్ న్యూస్): బిహార్ లోని నలంద విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు ప్రధాని మోదీ. విశ్వవిద్యాలయంలోని కట్టడాలను పరిశీలించారు. రాజ్ గిర్ లోని నలంద విశ్వవిద్యాలయంలో కొత్త క్యాంపస్ ను ప్రారంభించారు ప్రధాని. పురాతన నలంద యూనివర్సిటీని 2016లో వారసత్వ సంపదగా ప్రకటించింది యునెస్కో. కొత్తగా నిర్మించిన క్యాంపస్ లో రెండు అకడమిక్ బ్లాక్స్ ఉన్నాయి. వీటిలో 19వందల మంది విద్యార్థుల సీటింగ్ కెపాసిటీ ఉంది. 3వందల సీట్ల సామర్థ్యంతో రెండు ఆడిటోరియాలు ఏర్పాటు చేశారు. సుమారు 550 మంది విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కల్పించారు. ఈస్ట్ ఆసియా సమ్మిట్ దేశాల సహకారంతో నెట్ జీరో గ్రీన్ క్యాంపస్ గా నిర్మించారు అధికారులు. కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో 17దేశాలకు చెందిన ప్రతినిధులతో పాటు ప్రముఖులు హాజరయ్యారు.

నలంద విశ్వవిద్యాలయాన్ని కీస్తుశకం 427లో స్థాపించిన ప్రపంచంలోనే తొలి రెసిడెన్షియల్ యూనివర్సిటీగా చెప్తుంటారు చరిత్రకారులు. అప్పట్లోనే తూర్పు ఆసియా, మధ్య ఆసియా ప్రాంతాల నుంచి 10వేల మందికిపైగా విద్యార్థులు ఇక్కడి వచ్చి చదువుకునేవారు. క్రీస్తుశకం 11వందల 90 ప్రాంతంలో తుర్కో-అఫ్గాన్ మిలటరీ జనరల్ భక్తియార్ ఖిల్జీ నేతృత్వంలోని దోపిడి దళాలు ఉత్తర, తూర్పు భారత దేశంపై దండయాత్ర చేసినప్పుడు నలంద విశ్వవిశ్వవిద్యాలయాన్ని ధ్వంసం చేశారు.



## అరవింద్ కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని పొడిగించిన కోర్ట్

**జూలై 3 వరకు పొడిగిస్తూ తీర్పు ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు**




న్యూ ఢిల్లీ, జూన్ 19 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు జూలై 3వ తేదీ వరకూ బుధవారంనాడు పొడిగించింది. ఆయనతో పాటు కేసులో మరో నిందితుడు వినోద్ చౌహాన్ జ్యుడిషియల్ కస్టడీని సైతం జూలై 3 వరకూ కోర్టు పొడిగించింది. తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ ఇరువురిని కోర్టు ముందు హాజరుపరిచారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అవినీతి ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అరెస్టు చేసింది. గోవా ఎన్నికల కోసం బీఆర్ఎస్ నేత కె.కవిత నుంచి అభిషేక్ బోయనపల్లి ద్వారా రూ.25 కోట్లు వినోద్ చౌహాన్ అందుకున్నట్టు ఈడీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నెలాఖరులోగా వినోద్ చౌహాన్‌పై ప్రాసిక్యూషన్ కంప్లయింట్ నమోదు చేయనున్నట్టు చెప్పారు. వినోద్ చౌహాన్‌ను మేలో అరెస్టు చేశారు. మనీ లాండరింగ్ కేసులో రెగ్యులర్ బెయిల్ కోసం కేజ్రీవాల్ చేసుకున్న దరఖాస్తుతోనూ ఈడీ విభేదిస్తోంది. తీవ్రమైన ఆర్థిక నేరాలతో కేజ్రీవాల్‌కు సంబంధాలున్నట్టు తగినన్ని సాక్ష్యాలున్నాయని చెబుతోంది.

## కేంద్ర మంత్రి పదవి రావడం కరీంగనగర్ ప్రజలు పెట్టిన భిక్ష

**మొదటి పేజీ తరువాయి**

అన్నారు. సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలిసారి ఆయన తన సొంతగడ్డ కరీంనగర్ కు వచ్చారు. ఈ సందర్భంగా కరీంనగర్ నేలకు సాష్టంగ ప్రణామం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్యకర్తల కృషితోనే తాను కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగానని చెప్పారు. కేసీఆర్ మూర[illegible]పు పాలనపై పోరాడిన వారు తనతోపాటు కొంతమంది లాఠీ దెబ్బలు తిన్నారని గుర్తు చేశారు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో 155 రోజులు పాదయాత్ర చేసి 1600 కి.మీలు తిరిగితే నా అడుగులో అడుగు వేసి కార్యకర్తలు నడిచినందునే ఈ పదవి వచ్చింది. అందుకే ఈ పదవి కార్యకర్తలకే అంకితం. కార్యకర్తలు నా పక్షాన ఉండకుంటే లాఠీదెబ్బలు తినకుంటే, జైలుకు వెళ్లకుంటే నాకు ఈ గుర్తింపు వచ్చేది కాదు. కేంద్ర మంత్రి పదవి అధికారం కోసమో, పదవులు అనుభవించడానికో అక్రమంగా సంపాదించుకోవడానికో కాదు. దేశ రక్షణ, ధర్మ రక్షణ, సమాజ సంఘటితం కోసం తెలంగాణ అభివృద్దే లక్ష్యంగా పనిచేయడం కోసం ఉపయోగిస్తా. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈ పదవిని ఉపయోగిస్తా అని బండి సంజయ్ అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఎన్నికల తరువాత పూర్తిగా తెలంగాణ అభివృద్ధి, కరీంనగర్ అభివృద్ధి కోసమే పనిచేస్తానని అన్నారు. గురువారం కిషన్ రెడ్డి రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో ఆయనతో కలిసి బేగంపేట విమానాశ్రయం నుండి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వెళుతున్నా. సెల్యూట్ తెలంగాణ పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలంగాణలోని ప్రతి ఒక్కరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నా అని బండి సంజయ్ అన్నారు.

## గనులపై నిఘా పెట్టిన కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి

**కొత్త గనులను వేలంకు బొగ్గు గనుల శాఖ ఏర్పాట్లు**



హైదరాబాద్, జూన్ 19 (తీన్మార్ న్యూస్): కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన సంబంధిత శాఖపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు దేశంలో కొత్త గనులను వేలం వేసేందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ సర్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అప్పట్లో ఒక్కో నగరంలో గనుల వేలం నిర్వహించిన ప్రభుత్వం మొట్టదటిసారిగా ఈ నెల 21న హైదరాబాద్ కేంద్రంగా వేలం నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో వేలంపాటకు రాష్ట్ర నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను హాజరు కావాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ సమాచారం అందజేసింది. కేంద్రం వేలానికి పెట్టిన గనుల్లో సింగరేణి సమీపంలోని శ్రావణపల్లి బొగ్గు గని కూడా ఉంది. అయితే, అక్కడ 11.99 కోట్ల టన్నుల బొగ్గు గనుల నిల్వలు ఉన్నట్లు భూగర్భ సర్వేలో తేలింది. దీంతో ఈ గనిని ఎలాగైనా దక్కించుకునేందుకు సింగరేణి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో తొలిసారి గనుల వేలం జరుగనుంది.

## నీట్ ఆరోపణలపై జూన్ 21న నిరసనలు చేయనున్న కాంగ్రెస్

న్యూ ఢిల్లీ, జూన్ 19 (తీన్మార్ న్యూస్): వైద్య కోర్సులకు సంబంధించిన ప్రవేశ పరీక్ష నీట్-యుజిలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తుండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యాలయాలలో శుక్రవారం (జూన్ 21) నిరసనలు నిర్వహించనున్నది. నీట్ నిర్వహణ, ఫలితాల చుట్టూ అలుముకున్న ఫిర్యాదులు, అనుమానాలను నివృత్తి చేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఉందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ అన్ని రాష్ట్రాల పిసిసి అధ్యక్షులు, సిఎల్‌పి నాయకులు, రాష్ట్ర ఇన్‌చార్జులు, ప్రధాన కార్యదర్శులు, ఇతర అగ్ర నేతలకు బుధవారం రాసిన లేఖలో పేర్కొన్నారు. జూన్ 4న నీట్ యుజి ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించగా నీట్ పేపర్ లీకేజీలు, మార్కులు హెచ్చిందపు తదితర అక్రమాలకు సంబంధించి పెద్ద ఎత్తున ఫిర్యాదులు, ఆరోపణలు వెల్లువెత్తాయని ఆయన ఆ లేఖలో తెలిపారు. ఎటువంటి శాస్త్రీయత లేకుండా కొందరు అభ్యర్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వడం మరిన్ని అనుమానాలకు తావిచ్చిందని ఆయన తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్రాలైన బీహార్, గుజరాత్, హర్యానాలో నీట్ నిర్వహణలో అవినీతి జరిగినట్లు అరెస్టుల ద్వారా తేలిందని వేణుగోపాల్ తెలిపారు. నీట్‌లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై ఎటువంటి చర్యను చేపట్టకుండా మౌనవం వహించిన ఎన్‌డిఎ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జూన్ 21న అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యాలయాలలో భారీ స్థాయిలో నిరసనలు నిర్వహించాలని పిసిసి కమిటీలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## జీహెచ్ఎంసీలో తగ్గుతున్న సిబ్బంది.. పెరుగుతున్న ఇబ్బందులు

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్ నగర పాలక సంస్థ ఏర్పడినప్పుడు మంజూరు చేసిన మొత్తం పోస్టులు సుమారు ఆరువేల పైచిలుకు కాగా, వీటిలో ప్రతి నెల ఉద్యోగులు రిటైర్డ్ అవుతూ పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య మూడున్నర వేలకు తగ్గింది. తగ్గిన సిబ్బందిలోనూ దాదాపు యాభై శాతం కన్నా ఎక్కువ మంది పర్మినెంట్ ఉద్యోగులు డ్యూటీలు చేయడం లేదు. దాదాపు వెయ్యి నుంచి 1200 మంది వివిధ యూనియన్ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉంటున్నట్లు సమాచారం. వీరిలో చాలా మంది ఉదయాన్నే అటెండెన్స్ వేసుకుని, యూనియన్ కార్యకలాపాలపై తిరుగుతుండగా, మరికొందరు కనీసం సంతకం కూడా పెట్టుకుండానే నెలసరి జీతాలు తీసుకుంటున్నట్టు సమాచారం. దీనికి తోడు ఒక్క శానిటేషన్ విభాగంలోనే 18 వేల పైచిలుకు కార్మికులుండగా, పర్మినెంట్, ఔట్‌సోర్స్, కాంట్రాక్టు కార్మికులందరితో కలుపుకుని దాదాపు 30 వేల మంది వివిధ రకాల విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.




**ఉన్న వారిపై పనిభారం**

విధి నిర్వహణలో చనిపోయిన ఉద్యోగుల స్థానంలో వారి వారసులకు కారుణ్య నియామకాలు జరుపుతున్నారే తప్ప, ఖాళీ అవుతున్న స్థానంలో కొత్త వారిని నియమించటం లేదు. అవసరాలకు తగిన విధంగా ఔట్‌సోర్స్ ఉద్యోగులను నియమించుకుని జీహెచ్ఎంసీ కార్యకలాపాలను కొనసాగిస్తూ వస్తుంది. ఉద్యోగులు సంఖ్య తగ్గుతుండటంతో విధి నిర్వహణలో ఉన్న వారిపై పనిభారం పెరుగుతూ వస్తుంది. జీహెచ్ఎంసీలో శానిటేషన్, హెల్త్, ఎంటమాలజీ, వెటర్నరీ, లీగల్, పరిపాలన, అర్బన్ డైవర్సిటీ, టౌన్ ప్లానింగ్, ప్రాజెక్టులు, మెయింటెనెన్స్ తదితర విభాగాల్లో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించేందుకు తగిన సంఖ్యలో ఉద్యోగులు లేరు. అక్రమ నిర్మాణాలను ప్రాథమిక దశలో గుర్తించేందుకు, గుర్తించిన వాటిని నేలమట్టం చేసేందుకు టౌన్ ప్లానింగ్ విభాగంలో అవసరమైన స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో ఆశించిన స్థాయి-ంలో విధులు నిర్వర్తించలేకపోతున్నారనే వాదనలు ఉన్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన జీహెచ్ఎంసీలోని వివిధ విభాగాల అధిపతులు తమ విభాగానికి వంద నుంచి రెండు వందల మంది అదనపు సిబ్బందిని కేటాయించాలని కోరుతూ అడ్మిన్ సెక్షన్‌కు ప్రతిపాదనలు పంపుతున్నట్లు సమాచారం. ఈ రకంగా వచ్చిన ప్రతిపాదనలన్నింటిని జీహెచ్ఎంసీ అడ్మిన్ సెక్షన్ సర్కారుకు పంపి, సర్కారు అనుమతించిన తరువాత సిబ్బందిని సమకూర్చాలని భావిస్తున్నట్లు తెలిసింది.

**కీలకంగా మారిన ఔట్‌సోర్స్**

హైదారబాద్ మహానగరానికి గుండెకాయ లాంటి జీహెచ్ఎంసీలో ఔట్‌సోర్స్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్స్ కార్మికులే కీలకంగా మారారు. ఈజ్ ఆఫ్ దూయింగ్, జీహెచ్ఎంసీని పేపర్ లెస్ ఆఫీసు గా మార్చేందుకు అమలు చేసిన ఈ ఆఫీసు వంటి ప్రక్రియల్లో ఔట్‌సోర్స్ ఎంప్లాయిసే అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఇందులో ఔట్‌సోర్స్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల సేవలు మరీ ముఖ్యమైనవి. చాలా మంది ఔట్‌సోర్స్ ఉద్యోగులు పర్మినెంట్ ఉద్యోగులైన సూపరింటెండెంట్, ఆఫీసు మేనేజర్, అసిస్టెంట్ మున్సిపల్ కార్మికుల కన్నా చక్కటి పని నైపుణ్యతతో సేవలందిస్తున్నారు. కొన్ని విభాగాలైతే ఔట్‌సోర్స్ ఉద్యోగులు లేకుంటే అంతే సంగతి. జీహెచ్ఎంసీలోని వివిధ విభాగాల్లోని ఈ ఆఫీసును ఎక్కువ శాతం ఔట్‌సోర్స్ ఉద్యోగులే నిర్వహిస్తున్నారు. రిటైర్‌మెంట్‌కు దగ్గర్లో ఉన్న పలువురు సూపరింటెండెంట్లు, ఆఫీసు మేనేజర్లు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ హెూదాల్లో ఉన్న ఉద్యోగుల యూజర్ ఐడీ, పాస్ వార్డ్‌లు సైతం ఔట్‌సోర్స్ ఉద్యోగులే మెయింటెన్ చేస్తున్నారు. పీజీలు చేసిన కొందరు కంప్యూటర్ ఆపరేటర్లు, ఇతర విభాగాల్లో వివిధ హెూదాల్లో పని చేసే ఔట్‌సోర్స్ కార్మికులు కొందరు ఎనిమిది గంటల పని రూల్ వర్తించకుండా పది నుంచి పన్నెండు గంటల పాటు విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. పర్మినెంట్, ఔట్‌సోర్స్ ఉద్యోగుల జీతాల బిల్లుల, సర్వీస్ సంబంధిత ఫైళ్ల రన్, ప్రాజెక్టు విభాగంలోని బిల్లులు, ఐటీలోని ముఖ్యమైన సేవలను కూడా ఈ ఔట్‌సోర్స్ ఉద్యోగులే నిర్వహిస్తున్నారు. జీహెచ్ఎంసీలో రోజురోజుకు పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతుండటంతో ఔట్‌సోర్సే మెయిన్ సోర్స్‌గా మారుతుంది.

## దేశ రాజధానిలో కొనసాగుతోన్న నీటి సంక్షోభం



న్యూ ఢిల్లీ, జూన్ 19 (తీన్మార్ న్యూస్): ఢిల్లీలో నీటి సంక్షోభం కొనసాగుతోంది, నగరం అంతటా నీటి ట్యాంకర్ పంపిణీ కేంద్రాల వద్ద ప్రజలు పెద్ద క్యూలు ఏర్పాటు చేస్తున్నారు. దేశ రాజధాని వాసులు నీటిని సేకరించేందుకు ప్లాస్టిక్ డబ్బాలు మరియు బకెట్లతో ట్యాంకర్ల చుట్టూ గుమిగూడుతున్నారు. సంగమ్ విహార్, మెహ్రౌలీ, వసంత్ విహార్, ఓఖ్లా, వసంత్ కుంజ్, చాణక్యపురి, నరేలా, రోహిణి, ఉత్తమ్ నగర్, జనక్‌పురి, వికాస్ పురి, మోతీ నగర్, పటేల్ నగర్, ఛతర్‌పూర్, కరవాల్ నగర్, ముఖర్జీ నగర్, గీతా కాలనీ, కృష్ణ నగర్‌తో సహా అనేక ప్రాంతాలు మరియు షహదారా ఇప్పటికీ నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితి నగరం అంతటా విస్తృతమైన నిరసనలు, విధ్వంసం మరియు రాజకీయ ఘర్షణలను ప్రేరేపించింది. ఎన్డిఎంసీ ప్రాంతం కూడా నీటి కొరతతో ప్రభావితమవుతుంది. ఎన్‌డిఎంసి వైస్ చైర్‌పర్సన్ సతీష్ ఉపాధ్యాయ మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీ ప్రభుత్వం ట్యాంకర్ మాఫియా, టెండర్ మాఫియాలను కాపాడుతూ అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజలు, సంఘాలు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. మరోవైపు హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ కుట్రలో భాగంగానే ఢిల్లీకి నీటి సరఫరాను నిలిపివేస్తోందని ఢిల్లీ ప్రభుత్వం ఆరోపించింది. బుధవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఢిల్లీ జలవనరుల శాఖ మంత్రి అతిషి సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ ప్రధానికి లేఖ రాశామని తెలిపారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## మళ్లీ తెరపైకి ఈవీఎంలు

లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఓడిపోయిన వారి నుంచి అనేక అనుమానాలు వచ్చాయి. తప్పక గెలుస్తామని భావించి ఓడినవారు అంతిమంగా ఈవీఎంల సామర్థ్యంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఫలితాలు వెలువడి పది రోజులు గడిచిపోయినా ఇప్పటికీ ఈవీఎం హ్యాక్ అంశంపై చర్చ జరుగుతూనే ఉన్నది. తాజాగా రాహుల్ గాంధీ కూడా దీనిపై రియాక్ట్ అయ్యారు. ప్రముఖ టెక్ దిగ్గజం, టెస్లా సీఈవో ఎలన్ మస్క్ చేసిన ట్వీట్ రీట్వీట్ చేస్తూ రాహుల్ గాంధీ తన అభిప్రాయాన్ని జోడించారు. 'మనం ఈవీఎంలను తప్పకుండా పక్కనపెట్టాలి. వీటిని మనుషులు లేదా ఏఐ (కృత్రిమ మేధా) హ్యాక్ చేసే ముప్పు కొంచెమే ఉన్నా అది గంభీరమైన ప్రభావం వేస్తుంది' అని ఎలన్ మస్క్ ట్వీట్ చేశారు. దీనికి స్పందనగా.. రాహుల్ గాంధీ రియాక్ట్ అవుతూ.. భారత దేశంలో ఈవీఎంలు బ్లాక్ బాక్స్ వంటివని, వీటిని పరిశీలించడానికి ఎవరికీ అనుమతి ఇవ్వరని కామెంట్ చేశారు. భారత ఎన్నికల విధానంలో పారదర్శకతపై ఆందోళనకర అభ్యంతరాలు వస్తున్నాయని పేర్కొన్నారు. వ్యవస్థలు వాటి జవాబుదారీతనాన్ని చూపలేకపోయినప్పుడు ప్రజాస్వామ్యం వట్టి బూటకంగా లేదా మోసపోయే ముప్పు ఎక్కువగా ఉంటుందని వివరించారు. ఈ ట్వీట్‌కు మిడ్ డే పేపర్ క్లిప్‌ను జతచేశారు. ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన శివసేన ఎంపీ రవీంద్ర వాయికర్ బావమరిది ఫోన్ వాడి ఈవీఎం అన్‌లాక్ చేశాడన్న ఆరోపణలతో వచ్చిన కథనాన్ని జోడించారు. ఈవీఎంలను కౌంటింగ్ చేసేటప్పుడు అన్‌లాక్ చేయడానికి ఉపయోగించే ఓ ఎన్నికల అధికారి ఫోన్‌ను రవీంద్ర వాయికర్ బావమరిది మంగేశ్ పందిల్కర్ ఉపయోగించాడని, కౌంటింగ్ కేంద్రంలో ఆ ఫోన్ ద్వారా ఈవీఎంను అన్‌లాక్ చేయడానికి అవసరమైన ఓటీపీని జెనరేట్ చేశాడన్న ఆరోపణలు వచ్చాయి. అందువల్లే ఉద్ధవ్ ఠాక్రే వర్గం ఎంపీ అభ్యర్థి అమోల్ గజానన్ కిర్తీకర్ కేవలం 48 ఓట్లతో ఓడిపోయాడనే వాదనలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన పేపర్ క్లిప్‌ను జత చేసి రాహుల్ పై ట్వీట్ చేశారు. ఈవీఎంలను హ్యాక్ చేసే ముప్పు ఉన్నదని, బ్యాలెట్ పద్ధతి బెటర్ అనే చర్చ దేశ విదేశాల్లోనూ ఉన్నది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న జూనియర్ రాబర్ట్ ఎఫ్ కెన్నెడీ ఇందుకు సంబంధించి ఓ ట్వీట్ చేశారు. పూర్టో రికో ప్రైమరీ ఎన్నికల్లో వందలాది సంఖ్యలో అవకతవకలు జరిగాయని మీడియాలో కథనాలు వస్తున్నాయని ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ పై ఎలన్ మస్క్ స్పందిస్తూ.. ఈవీఎంలను ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించకూడదని పేర్కొన్నారు. అలాగే.. మాజీ కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కూడా ఈ అంశంపై ట్విట్టర్ వేదికగా రియాక్ట్ అయ్యారు. ఎలన్ మస్క్‌ది చాలా జెనరలైజేషన్ స్టేట్‌మెంట్ అని, ఆయన అభిప్రాయంలో ఎవరూ సురక్షితమైన డిజిటల్ హార్డ్‌వేర్‌ను తయారు చేయలేరు.. కానీ, ఇది తప్పు అని ట్వీట్ చేశారు. భారత్‌లా సరైన ఈవీఎంలను తయారు చేయవచ్చని, అవసరమైతే ఎలన్ మస్క్‌కు ట్యూటోరియల్ చెప్పడానికి కూడా రెడీ అన్నట్టుగా కామెంట్ చేశారు. ఇందుకు ఎలన్ మస్క్ రియాక్ట్ అవుతూ.. దేన్నైనా హ్యాక్ చేయవచ్చని స్పష్టం చేశారు. టెక్నికల్‌గా ఎలన్ కామెంట్ సరైందేనని పేర్కొంటూ ఆ సంభాషణ, సందర్భాలు వేరని పేర్కొన్నారు. ఏదైనా సాధ్యమేనని బీజేపీ నేత రాజీవ్ చంద్రశేఖర్ అన్నప్పుడు భారత ఈవీఎంలు హ్యాక్‌కు గురికావని ఎలా చెబుతారని కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ బీసీ రియాక్ట్ అయ్యారు. కొన్ని గంటలుగా ట్విట్టర్‌లో ఈవీఎం అనే పదం ట్రెండింగ్‌లోనే ఉంది. ఇక మరో అడుగు ముందు కేసీ ఈవీఎంలను శకుని పాచికలు అని.. ఎటు కావాలంటే అటు పడుతున్నాయని జగన్ రెడ్డి కొత్త మాట చెబుతున్నారు. ఆయన పార్టీ నేతలు కూడా అదే చెబుతున్నారు. ఇదే జగన్ 2019 ఎన్నికల తరవతా ఈవీఎంలను ఎలా సపోర్టు చేశారో వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు తనకు ఫలితాలు అనుకూలంగా రాకపోయే సరికి .. ఈవీఎంల మీద నిందలేస్తున్నారు. ఈవీఎంలపై నమ్మకం లేదు కాబట్టి ఇక నుంచి ఎలాంటి ఎన్నికలు జరిగినా ఈవీఎంలు వాడితే మాత్రం.. ఎన్నికలు బహిష్కరిస్తే మంచిదన్న సలహాలు ఆ పార్టీకి వస్తున్నాయి. వైసీపీకి 151 సీట్లు వచ్చినప్పుడు ఈవీఎంలపై బోలెడంత నమ్మకం ఉంటే? ఇప్పుడు ఫలితాలు వచ్చిన తర్వాత మాత్రం అపనమ్మకం వ్యక్తం చేస్తున్నాయి. పార్టీ నేతలతో డ్రామాలాడిస్తున్నారు. ఈవీఎంలపై ఓడిపోయిన ప్రతి ఒక్కరికీ అనుమానాలు వస్తున్నాయి. టీడీపీ అధినేత కూడా ఈవీఎంలపై పోరాడారు. అప్పట్లో వైసీపీ నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు వారే ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలా చేయడం కన్నా ఈవీఎంలతో నిర్వహించే ఎన్నికలన్నింటినీ బహిష్కరించడం ద్వారా నిరసన వ్యక్తం చేస్తే .. వాటిపై అనుమానాలున్న ఇతర పార్టీలు కూడా కలసి వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు

## అధికారుల తప్పిదం అర్హులకు శాపం

- అర్హత ఉన్నా గృహ జ్యోతి పథకానికి నోచుకోని ప్రజలు
- అధికారులు చేసిన తప్పులకు ప్రజలను బలి చేయడం న్యాయమా
- ఆరు గ్యారంటీలలో అర్హులైన వారు కూడా ఫ్రీ కరెంట్ కు నోచుకోక పోవడం అన్యాయం
- అధికారులు చేసిన తప్పులను సరిచేసి అర్హులకు న్యాయం చేయాలని ఎంపీడీఓ కు వినతి
- ప్రజా పాలన దరఖాస్తు సవరణలకు అవకాశం ఇచ్చి ప్రజలను ఆదుకోవాలి
- సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు



గరిడేపల్లి, జూన్ 19(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఎంతో ప్రతిష్టత్మాకంగా ప్రజా పాలన నిర్వహించి ప్రజల చేత దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, వాటిని ఆన్ లైన్, మొత్తం తప్పుల తడకలాగా చేయటం అర్హులైన వారికి అన్యాయం జరిగిందని, ప్రభుత్వం వెంటనే పునర్విచారణ చేసి సవరణ లకు అవకాశం ఇచ్చి అర్హులకు న్యాయం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఎంపీడీఓ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆరు గ్యారంటీ లలో మొట్ట మొదటి గా ప్రజలకు అమలు చేస్తానని ప్రకటించి, కార్యాచరణ మొదలు పెట్టిన ఫ్రీ కరెంట్ ఆరు నెలలు అయినా అర్హులకు కాకపోవడం చాలా అన్యాయం అని, లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగి పోయినారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అధికారులు చేసిన తప్పును గుర్తించి గ్రామాల్లోకి అధికారులను పంపించి అర్హుల చేత దరఖాస్తులు స్వీకరించి, అర్హులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో కడియాల అప్పయ్య, యడ్ల అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండ్ల సత్యనారాయణ రెడ్డి, మీసాల యోహాన్, వెంకటరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాని పరామర్శించిన జిల్లెల్ల ఆదిత్య రెడ్డి



వనపర్తి ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్): ఖిల్లా గణపురం మండలం సోలీపూర్ గ్రామంలో జరిగిన కొద్ది రోజుల క్రితం సూసైడ్ చేసుకొని మృతి చెందిన మహేష్ దశదినకర్మలో ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తనయుడు, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మహేష్ మృతి పట్ల సంతాపం తెలిపి, కాంగ్రెస్ పార్టీ తరఫునుండి మరియు మానవత్వం కలిగిన మనుషుల అండగా ఉంటామని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు బాల్రెడ్డి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలు

- 4 వేలు కి.మీ పాదయాత్ర చేసిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ
- రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా రక్తదానం
- ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ
- జనహృదయనేత జన్మదిన శుభాకాంక్షలు
- మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి





మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్): దేశ ఐక్యత కోసం ఎండనక, వాననక, చలిని, మంచును తట్టుకుని అలుపెరగకుండా 4000 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ప్రశంసించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బోయపల్లి వద్ద భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా నిర్వహించిన జన్మదిన వేడుకలలో పాల్గొని అనంతరం జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి తదనంతరం బోయపల్లి వద్ద రక్తదానం చేసిన రక్త దాతలను అభినందించి, జనహృదయనేత రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబెదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ వినోద్, సీనియర్ నాయకులు వెంకటేష్, మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన బాలిక హత్యపై సమగ్ర విచారణ జరిపించాలి



- బిజివిఏస్ అధ్యక్షుడు శివ నాయక్



వనపర్తి ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ పట్టణ కేంద్రం శివారులో ఇటీవల హత్యకు గురైన గిరిజన బాలిక ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను శిక్షించాలని బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివా నాయక్ బుధవారం ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా హత్యకు గురైన గిరిజన బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఈ ఘటనపై విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## డీఎస్పీ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక



వనపర్తి ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్): మహారాజ్ నియామకం ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా ఏదుల గ్రామానికి చెందిన వీరపాగ రామకృష్ణ మహారాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహరాజ్ సమక్షంలో జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ప్రధానకార్య దర్శిగా కుర్మయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా ఆది సంధ్యారాణి, నత్తి సుధాకర్ మహారాజ్, కార్యదర్శిగా వెంకటయ్యను నియమించారు.

## అసంపూర్తి నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ కి స్కూల్ అనుమతులు

- జిల్లా విద్యాశాఖ అధికారి సుసింద్ర రావు కి పిర్యాదు
- ఇబ్రహీంపట్నం అసెంబ్లీ బిఎస్పి నాయకులు





ఇబ్రహీంపట్నం, జూన్ 19(తీన్మార్ న్యూస్): అసంపూర్తి నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ కి స్కూల్ అనుమతులు ఎలా ఇస్తారనీ, జిల్లా విద్యాశాఖ అధికారి సుసింద్ర రావు కి ఇబ్రహీంపట్నం అసెంబ్లీ బిఎస్పి నాయకులు బుధవారం రోజు పిర్యాదు చేసారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గౌరెల్లి గ్రామం పరిధిలోని రివర్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ కి బిల్డింగ్ నిర్మాణాలు పూర్తికాకుండానే పర్మిషన్ ఇచ్చిన ఎంఇఓ వెంకట్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిఇఓ సుసింద్ర రావు ని కలిసి ఇబ్రహీంపట్నం అసెంబ్లీ బిఎస్పి నాయకులు పిర్యాదు చేశారు. ఇంకా అసంపూర్తిగానే ఉన్న బిల్డింగ్ నిర్మాణాన్ని కనీసం పరిశీలించకుండా, ఏ స్థితిలో ఉందో తెలుసుకోకుండా అనుమతులు ఇచ్చాము అని ఎంఇఓ వెంకట్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటు అన్నారు. ఇలాంటి అవగాహన లేని ఎం ఇ ఓ వెంకట్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంచల దన్ రాజ్, చెంచల చిరంజీవి, బంగారి మైసయ్య, తదితరులు పాల్గొనారు.

## మండల సర్వసభ్య సమావేశంలో దర్జాగా ప్రజాప్రతినిధిలా.....?



రాజాపేట, జూన్ 19(తీన్మార్ న్యూస్): రాజాపేట ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు కొంతమంది నాయకులు సమావేశ మందిరంలోకి ప్రవేశించారు. బయట నుండి మరో నాయకుడు వారించడంతో బయటికి వెళ్లిపోయారు. కానీ ఒక నాయకుడు బయటకు వెళ్లకుండా సమావేశం ముగిసే వరకు దర్జాగా ప్రజా ప్రతి నిధిలా కూర్చున్నాడు. ఈ విషయంపై ఎంపీడీవో కార్యాలయం అధికారులు చూసి కూడా తమకేమీ పట్టనట్లు గా వదిలేయడం గమనార్హం.

## జిల్లా నూతన కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ సురభి ను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అధికార బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కి పూల బొకే శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. వనపర్తి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని పాలన పారదర్శకంగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, నాయకులు సత్య శివారెడ్డి, బొంబాయి మన్యంకొండలు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలో పాల్గొన్న డాక్టర్. జి.చిన్నారెడ్డి



వనపర్తి ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్): రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన డా.జి. చిన్నారెడ్డి భారతదేశ భావితరాల ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జి. చిన్నారెడ్డి కాంగ్రెస్ నాయకులు మధ్యన కేక్ కట్ చేశారు. డా.జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ, భారత్ జోడోయాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు, మణిపూర్ నుండి మహారాష్ట్ర వరకు మొదలుపెట్టి దేశంలో కాంగ్రెస్ పార్టీ బలపడానికి ఎంతో కృషి చేయడం జరిగిందని, ఈ భారత్ జోడో యాత్ర వల్ల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడానికి ఎంతో ఉపయోగపడింది. డా. జి.చిన్నారెడ్డి భారతదేశ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాహుల్ గాంధీ భారతదేశంలో ఎంతోమందికి యువతకు ఆదర్శం, ఇందిరా గాంధీ మనవడు, రాజీవ్ గాంధీ, కుమారుడిగా వారి పోరాట పటిమ, ధైర్య సాహసాలు, శ్రమ, త్యాగం గల లక్షణాలు కలిగిన మహోన్నతమైన భారతదేశ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ భవిష్యత్తులో భారత దేశ ప్రధానిగా చూడబోతున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిమల యాదయ్య, బి.కృష్ణ, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్, కమ్మర్ మియా, చెన్నా రాములు, రాగి వేణు, మెంటం పల్లి రాములు, వీణాచారి, దాసరాజుల భాస్కర్, ఎల్లయ్య, అబ్దుల్లా, ఇర్షద్, గడ్డం వినోద్, నరసింహ, దిలీప్, బండలయ్య, ఆసిఫ్, నరేందర్ రెడ్డి, రామకృష్ణ, చరణ్, నాగార్జున, రవి, రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంల శ్రమను, త్యాగాన్ని ప్రభుత్వం గుర్తించాలి

**- 16 ఏండ్లుగా సేవలందిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం**

**- సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



పాలకవీడు, జూన్ 19(తీన్మార్ న్యూస్): పదహారేండ్లుగా అరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంల శ్రమను, త్యాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన పాలకవీడు మండలం కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యమవుతున్నారన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలందించారని, అనేక మంది సిబ్బంది కరోనా భారిన పడి మత్యువాతపడ్డారన్నారు. రెండో ఎన్ఎంలు తమను క్రమబద్ధీకరించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని దశాబ్దాలుగా పోరాడుతున్నా ప్రభుత్వం పెడచెవిన పెడుతోందన్నారు. తమను క్రమబద్ధీకరించి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, గత ప్రభుత్వ హయాంలో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడితే ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం వారికి సరైన సమాదానం చెప్పకుండా అరెస్టులకు పాల్పడిందని, న్యాయపోరాటం చేస్తున్న మహిళలను నిర్బంధాలకు గురిచేయడం తగదన్నారు. ప్రభుత్వం టిపిపిఎస్సి ద్వారా విడుదల చేస్తున్న ఉద్యోగ ప్రకటనలో రెండో ఏఎన్ఎంలకు వెయిటేజ్ తగ్గిస్తూ అన్యాయం చేస్తున్నారని, వీరికి వ్యతిరేకంగా విడుదల చేసిన ఉద్యోగ ప్రకటనను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు జిపి కార్యదర్శులను క్రమబద్ధీకరించి, మిడ్డేమీల్స్, అంగన్వాడీ తదితర స్కీమ్ వర్కర్లకు సమానపరికి సమాన వేతనం చెల్లించాలని ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంల పట్ల ఎందుకు వివక్షత చూపుతుందని ప్రశ్నించారు. ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమగ్రాజు వెంకట్ రెడ్డి, రెండో ఏఎన్ఎం లు ఎం.మమత, రేణుక, నాగేంద్రమ్మ, నాగమణి, శ్యామల, కుమారి, తదితరులు ఉన్నారు.

# మండల సర్వసభ్య సమావేశంలో తహాశీల్దార్ పై ఆగ్రహం

**- దూది వెంకటాపురం సోమిరెడ్డి కుంట భూముల కబ్జా**

**- మండలంలో అక్రమ ఇసుక రవాణా,మట్టి తరలింపు పై సభ్యుల నిలదీత**

**- సమాధానం ఇవ్వలేక మౌనంగా ఉండి పోయిన తాసిల్దార్**

**- ప్రభుత్వ విప్ కు ఫిర్యాదు**






రాజాపేట, జూన్ 19(తీన్మార్ న్యూస్): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల ప్రజా పరిషత్ లో నిర్వహించిన సమావేశంలో స్థానిక తహాశీల్దార్ దామోదర్ యాదవ్ నిర్లక్ష్య పనితీరుపై మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు తీవ్ర ఆగ్రహ వ్యక్తం చేశారు. మండలంలోని దూది వెంకటాపురం సోమిరెడ్డి కుంట ఆక్రమణకు గురైందని, మండలంలో అక్రమ ఇసుక రవాణ, మట్టి రవాణా, చెరువులు కుంటల్లో అక్రమ దారులు మట్టి తరలిస్తున్నప్పటికీ రెవిన్యూ అధికారులు పట్టి పట్టనట్టు వ్యవహరిస్తుండడంతో మండల ప్రాదేశిక సభ్యులు తహసిల్దార్ దామోదర్ ను నిలదీశారు. ఇట్టి విషయంపై తన కిందిస్థాయి అధికారులు తన మాటను బెకతారు చేస్తున్నారని పొంతనలేని సమాధానం చెప్పడంతో తహాశీల్దార్ పై మరోసారి మండిపడ్డారు. దీంతో ఏమి సమాధానం చెప్పకుండా తతశీల్దార్ మౌనంగా కూర్చున్నారు. ఇట్టి విషయాన్ని ప్రజాప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై స్పందించిన విప్ రైతులకు నష్టం కలిగించే ఎటువంటి పనులైన తక్షణ చర్యలు చేపట్టి పరిష్కరించాలని తహాశీల్దార్ దామోదర్ ను ఆదేశించారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే**

**- చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం సందర్శన**





భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్): ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు ఆయన చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి ధరణి పెండింగ్ దరఖాస్తులను సమీక్షిస్తూ ధరణి మాడ్యూల్ సంబంధించి ఫౌతి కేసులు, కోర్టు కేసు ఇంటిమేషన్లు, మ్యుటేషన్లు తదితర ధరణి దరఖాస్తులన్నింటినీ జాగ్రత్తగా పరిశీలించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వి.శేఖర్ రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ, రెవిన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# రాజపేట మండలాన్ని దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**- ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి**



రాజాపేట, జూన్ 19(తీన్మార్ న్యూస్): ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.బుధవారం రాజాపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఎంపీపీ గోపగాని బాలమణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభ ప్రారంభం కాగానే ఎంపీటీసీలు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. కొంతమంది అధికారుల తీరుపై ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ఎన్నికల అప్పుడే రాజకీయాలు చేయాలని, ఎన్నికల ఎన్నికలయ్యాక గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజపేట మండలం ని దత్తత తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గంలో మొదటి స్థానంలో ఉండేలా చేస్తానని అన్నారు. నేను ప్రజా నాయకుడిని కాదని ప్రజా సేవకుడినని అన్నారు. ప్రజల సమస్యల విషయంలో ఎవరు అలసత్వం వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మండలంలో ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో వైస్ ఎంపీపీ, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, ఎంపీడీవో నాగవేణి, తహసిల్దార్ దామోదర్, సిఐ కొండలరావు, ఎస్సై సుధాకర్ రెడ్డి, సూపరిండెంట్ హరిత దేవి, ఎంపీఓ దినకర్, మరియు ఎంపీటీసీ సభ్యులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




# పనులు వెంటనే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే**







భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్): అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే అధికారులకు సూచించారు. బుధవారం నాడు ఆయన సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం, నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి నివేదికలు పంపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు. ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్ పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ సర్వే పనులు మూడు రోజులలో పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమలో తహాశీల్దార్ కృష్ణ, మండల అభివృద్ధి అధికారి ప్రమోద్ కుమార్, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




ఆత్మకూర్, జూన్ 19(తీన్మార్ న్యూస్): ఆత్మకూర్ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. వినతిపత్రంలో సమస్యలు 2021 జూన్ నుండి 30% పెంచిన జీతాలు ఇవ్వాలని, కార్మికులకు పిఎఫ్ అమలు అయిన వివరాలు సమగ్రంగా పిఎఫ్ ను అమలు చేయాలని, కార్మికులకు వీలును బట్టి సెలవులు ఇవ్వాలని, కార్మికులందరికీ ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వినతి పత్రం ద్వారా తమ సమస్యలను వెలుపుచ్చుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ప్రసాద్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు హనుమంతు, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి సి.రాజు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్స్ పై విద్యార్థులకు అవగాహన





కొత్తకోట, జూన్ 19(తీన్మార్ న్యూస్): కొత్తకోట మండల పరిధిలోని స్థానిక నివేదిత కళాశాలలో ఆర్బిఐ బ్యాంకు వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ మరియు బ్యాంకు లావాదేవీల స్కీములపై విద్యార్థులకు డిజిటల్ ద్వారా ఇట్టి కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఎవరు కూడా మోసపూరితమైన లింకులను ఓపెన్ చేయవద్దని విద్యార్థులు ఎవరు కూడా ఆన్లైన్ మోసాలకు పాల్పడవద్దని పలు సూచనలు సలహాలు తెలియజేశారు. కొత్తకోట ఎస్సై మంజునాథ్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ అంజద్ అలీ,మండల కోఆర్డినేటర్ మస్తానయ్య, బీచుపల్లి, కళాశాల ప్రిన్సిపల్, బీసీ సర్వీస్ పాయింట్ శశికళ, అమిత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 18వ సారి రక్తదానం చేసిన సీఎస్ఆర్




ఆత్మకూర్, జూన్ 19(తీన్మార్ న్యూస్): ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలనే లక్ష్యంతో ఊట్కూర్ మండల కేంద్రానికి చెందిన చింతాన్ పల్లి శివప్రసాద్ రెడ్డి శక్తి ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. వివిధ ప్రమాదాల్లో అత్యవసర సమయాల్లో తన ఫౌండేషన్ ద్వారా రక్తదానం చేస్తూ చేయిస్తూ పలువురి చేత శభాష్ అనిపించుకుంటూ 18 వ సారి ఆయన రక్తదానం చేశారు. ఊట్కూర్ మండల కేంద్రంలోని శ్రీకృష్ణ నగర్ విధికి చెందిన చింతాన్ పల్లి శివ ప్రసాద్ రెడ్డి శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉంటూ రక్త దానం చేసే విధంగా అవగాహన కల్పిస్తూ తాను సైతం రక్తదానం చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉన్న అశ్విని హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో వైద్య సిబ్బందికి శక్తి ఫౌండేషన్ చేసే రక్తదాన సేవలు వివరించి, మంగళవారం 18వ సారి రక్తదానం చేశారు. శక్తి ఫౌండేషన్ ఏర్పాటు చేసి యువకుల్లో రక్తదానం పట్ల అవగాహన కల్పిస్తుండడంతో రక్తదానం చేయాలంటే వారిలో భయం పోగొట్టి ఆపద సమయంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్నారని అన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి ఫౌండేషన్ సభ్యులు కుమ్మరి నాగరాజు పాల్గొన్నారు.

# ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

**- బసిరెడ్డి సంతోష్ రెడ్డి**
**- ఆత్మకూరులో అక్రమ నిర్మాణాలపై కొరడా**
**- నిందితులు ఎవరైనా సరే విడిచి పెట్టే సమస్య లేదు**
**- చోద్యం చూస్తున్న రాజకీయ నాయకులు మునిసిపల్ అధికారులు**
**- గతంలో ఉన్న ఓ బిఆర్ఎస్ నేత ఇప్పుడు కాంగ్రెస్ తో కలిసి చక్రం తిప్పుతున్నారా**






ఆత్మకూరు, జూన్ 19(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మున్సిపల్ టౌన్ కేంద్రంలో గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నటువంటి ఆత్మకు ర్ గ్రామ పంచాయతీకి కేటాయించిన 10% భూమిని, మరియు చెరువులను ఆక్రమించి ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న అధికారుల నుండి స్పందనలేదని ముఖ్యంగా ఆత్మకుర్ చెరువు శిఖంలో నామాల రాజశేఖర్, కట్టెలమండి రాములు మాజీ సర్పంచ్, వ్యక్తుల ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించి కట్టడాలు చేపడుతున్నారు. ఆత్మకూర్ టౌన్ లోని శివాజీ నగర్ రెండవ వార్డులో మరియు బంగారు భాస్కర్ పబ్లిక్ కెనాల్ ను సైతం ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. కావున ఈ సందర్భంగా మహబూబ్నగర్ పార్లమెంటు బిఎస్పి పార్టీ ఇంచార్జ్ బస్సి రెడ్డి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అన్యాయం జరిగితే ఎక్కడి వరకైనా వెళ్తామని పత్రిక ముఖంగా తెలియజేశారు. దోపిడీ చేసిన కబ్జాదారులను ఎట్టి పరిస్థితులలో వదిలేది లేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# సూపర్ క్వీన్ యాక్టింగ్ తో అంతా ...

అదిలాబాద్: భర్త దారుణ హత్య కేసులో ఏ 1 నిందితురాలుగా జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఓ నిందుతురాలు జైలు నుండి బయటపడేందుకు సూపర్ క్వీన్ యాక్టింగ్ ప్రదర్శించింది. ఆత్మహత్య చేసుకున్నాని.. ప్రాణాలు పోతున్నాయంటూ గొంతు పట్టుకుని కేకలు వేసింది. నిజమేనని నమ్మిన జిల్లా జైలు సిబ్బంది నిందితురాలి ప్రాణాలు కాపాడేందుకు హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు నిందితురాలు ఆరోగ్యంగానే ఉందని ఎలాంటి ప్రమాదం లేదని తేల్చడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆత్మహత్య యత్నం అంతా ఉత్తిదే అని గుర్తించిన జైలు సిబ్బంది నిందితురాలిని తిరిగి జైలుకు తరలించారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా జైల్?లో చోటు చేసుకుంది. 12న ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం అర్జుని, లోకారి శివారు అటవీ ప్రాంతంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజేందర్ దారుణ హత్యకు గురయ్యాడు. 24 గంటల్లోనే కేసును చేదించిన పోలీసులు.. గజేందర్ హత్యకు కర్త, కర్మ, క్రియ భార్య విజయలక్ష్మి అని తేల్చారు. ప్రియుడి మాయలో పడి.. ఆరు లక్షల సుపారీ ఇచ్చి మరి భర్తను దారుణంగా హత్య చేయించిందని గుర్తించి అరెస్ట్ చేశారు పోలీసులు. ఈనెల 15న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదిలాబాద్ జిల్లా జైలులో రెండు రోజులు రిమాండ్ ఖైదీగా గడిపిన విజయలక్ష్మి సూపర్ యాక్టింగ్ తో జిల్లా జైలు సిబ్బందిని బోల్తా కొట్టించే ప్రయత్నం చేసింది. జైలులో హైడ్రామా క్రియేట్ చేసి కడుపులో విపరీతమైన నొప్పి ఉందని.. అరెస్ట్ సమయంలో ఉట్నూర్ డీఎస్పీ కార్యాలయంలో బ్లేడ్ ముక్కలు మింగానని ఆదిలాబాద్ జిల్లా సూపరింటెండెంట్?కు గోడు వెళ్లబోసుకుంది. రిమాండ్ ఖైదీ కావడం అందులోను మహిళ కావడంతో నిజమే అని నమ్మిన జైలు సిబ్బంది.. తనను కాపాడేందుకు హుటాహుటిన రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఎండోస్కోపీ నిర్వహించి ఎలాంటి ప్రమాదకర పదార్థం మింగలేదని.. బ్లేడ్ ముక్కలు లాంటివి ఏం లేవని తేల్చారు. రెండు గంటలు అబ్జర్వేషన్?లో పెట్టిన వైద్యులు నిందితురాలి ఆరోగ్యం బాగానే ఉ ందని తేల్చారు. దీంతో ఊపిరి పీల్చుకున్న జిల్లా జైలు సిబ్బంది తిరిగి భద్రత నడుమ నిందితురాలు విజయలక్ష్మిని జిల్లా జైలుకు తరలించారు. విజయలక్ష్మి సూపర్ క్వీన్ యాక్టింగ్?ను చూసిన జిల్లా జైలు సిబ్బంది ముక్కు మీద వేలాసుకున్నారు. భర్తను అత్యంత కిరాతకంగా హత్య చేయించిన నిందితురాలిని కూడా నమ్మాల్సిన పరిస్థితి ఏర్పాడిందంటూ వాపోయారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మరో రెండు పీజీ కోర్సులు మంజూరు

**- మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సు ప్రారంభం**
**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రూ.2కోట్ల 50లక్షలతో నిర్మించే 12 అదనపు తరగతి గదుల నిర్మాణం వెంటనే చేపట్టాలి**
**- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట : సిద్దిపేట నియోజకవర్గం లోని ప్రభుత్వ ఆటానమస్ డిగ్రీ కళాశాల లో మరో రెండు పీజీ కోర్స్ లు, అదేవిదంగా మిట్టపల్లి వద్ద ఉన్న మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల లో ఒక పీజీ కోర్సు ప్రారంభం అయినట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు తెలిపారు. ఈ సందర్బం గా మాట్లాడుతూ సిద్దిపేట ప్రభుత్వ ఆటానమస్ డిగ్రీ కళాశాల లో ఇప్పటికే 10 కోర్సు లతో పీజీ తరగతులు నడుస్తున్నాయి కొత్తగా మరో రెండు కోర్సు లు ఎమ్మెస్సి మైక్రో బయాలాజీ, ఎమ్మెస్సి కంప్యూటర్స్ 60 సిట్ల చొప్పునఈ సంవత్సరం నుండి ప్రారంభం కానుందని తెలిపారు. అదేవిదంగా మిట్టపల్లి ప్రాంతం లో నడుస్తున్న మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల పీజీ కళాశాల గా అప్గ్రేడ్ తో ఒక పీజీ కోర్సు మంజూరు అయింది..ఎమ్మెస్సి పిజిక్స్ కోర్స్ ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభం కానుందని చెప్పారు. ఇలాంటి మంచి అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని యువతి యువకులని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కొరారు. సిద్దిపేట నియోజకవర్గం విద్యాలయాల నిలయం విరాజిల్లుతుంది. రెండు మెడికల్ కాలేజ్ లు, 4 పాలిటెక్నిక్ కళాశాలలు, డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల, పీజీ కళాశాల, నర్సింగ్ కళాశాల,ఫార్మసీ కళాశాల, అగ్రికల్చర్ కళాశాల, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేంద్రియ విద్యాలయం ఇలా ఎన్నో విద్యాల యాలకు నిలయంగా సిద్దిపేట ఆదర్శం గా నిలుస్తుందన్నారు. సిద్దిపేట యువతి యువకులు, విద్యార్థుల కు మంచి చదువు అందిచాల్ల న్నదే నా తపన వారిని విశ్వ విజేతలు గా తీర్చిదిద్దాలన్న దే నా లక్ష్యం అని అన్నారు.డిగ్రీ కళాశాల లో రూ.2కోట్ల 50 లక్షలతో నిర్మించే 12 అదనపు తరగతుల గదుల నిర్మాణం వెంటనే చేపట్టాలని సంబందిత అధికారులను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశించారు. పనుల జాప్యం పై ఇటీవల నిర్వహించిన సమిక్ష లో అధికారుల పై హరీష్ రావు అగ్రహం వ్యక్తం చేశారు. వేంటనే పనులు ప్రారంభించాలని కొరారు. సిద్దిపేట నియోజకవర్గం విద్యారంగం లో మరింత పురోభివృద్ధి సాధించేలా అటు విద్యా శాఖ,పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లు, ప్రజాప్రతినిధులు అందరి సమిష్టి కృషి చేయాలనిదిశానిర్దేశం చేశారు.

# అంగరంగ వైభవంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు.



వనపర్తి ప్రతినిధి, జూన్ 19(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కేకును కోసి పుట్టినరోజు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేకును కోసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ



ఆత్మకూర్, జూన్ 19(తీన్మార్ న్యూస్): ఆత్మకూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజు కళాశాల ప్రిన్సిపాల్ డిఎస్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అధ్యాపకులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు 2024-25 సంవత్సరాలకు సంబంధించి ప్రథమ సంవత్సరం ప్రవేశాలు మరియు అడ్మిషన్ల ప్రక్రియ గురించి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కళాశాలలోని ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డిఎస్ రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భాగ్య వర్ధన్ రెడ్డి, టీజే విశ్వేశ్వర్, ఏ.కురుమూర్తి, రాఘవేంద్రరావు, జమ్మన్న, శ్వేత, వీణ, లలితమ్మ, సునీల్ కుమార్, పావని, రాఘవేందర్, లైబ్రేరియన్ చైతన్య రాణి, సీనియర్ అసిస్టెంట్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం కేంద్రంగా బెల్ట్ దందా ..

**బినామీలుగా గిరిజనులు..**
**బాటిల్‌కు రూ.20 నుంచి 30 వరకు అదనపు రేట్లు..**
**గుడుంబా కి మొగ్గు చూపుతున్న మద్యం ప్రియులు**
**నిద్రావస్థాలో విజిలెన్స్ అధికారులు ...**
**జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలి ..**

కొత్తగూడెం:వైన్ షాపు టెండరు దక్కించుకున్న లబ్ధిదారులు అంతా ఒక్కటై అశ్వాపురం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేని ప్రైవేటు స్టాక్ పాయింట్ ని ఏర్పాటు చేసుకొని బెల్ట్ షాపులకు క్రయవిక్రయాలు కొనసాగిస్తున్నారు .ఒక్కొక్క వైన్ షాప్ కి వందకి పైబడి బెల్ట్ షాపులను ఏర్పాటు చేసుకొని ఈ దందా సాగిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఒక క్వాటర్ కి రూ.20 నుంచి 30 వరకు అధిక రేట్లకు అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.గ్రామీణ ప్రాంతాలతో పాటు నగరంలోనూ బెల్ట్ షాపుల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. గతంలో గ్రామాలు, నగర శివారుల్లో ఈ దందా జోరుగా సాగేది. ప్రస్తుతం నగర నడిబొడ్డులోని కాలనీల్లో సైతం నడుస్తోంది. గతంలో గుడుంబా అమ్మకాన్ని, బెల్ట్ షాపులను కట్టడి చేసేందుకు ప్రభుత్వం వారికి ఉపాధి కల్పించింది. ప్రభుత్వం నుంచి ఉపాధి లబ్ధి పొందిన వారు సైతం బెల్ట్ దందాను ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారు. ఇదంతా వైన్ షాపుల కనుసన్నల్లోనే జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులు లిక్కరు దందాను కొనసాగించేందుకు బెల్ట్ షాపులను వారే ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తుంది. వైన్ షాపులు సరుకు చేరవేస్తూ దానిపై కమిషన్లు ఇస్తూ కొత్త తరహాలో బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నట్లు ప్రచారంలో ఉంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ దందాను కట్టడి చేసేందుకు ఎక్సైజ్ శాఖ ఏమాత్రం చర్యలు చేపట్టకపోవడం గమనార్హం పినపాక నియోజకవర్గం లోని పల్లెల్లో, మారుమూల గ్రామాలలో మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది. కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్న నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంటోంది. గుడుంబా తయారీదారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. చీప్ లిక్కర్ అధికంగా ధరలు పెరగటం పెరగడంతో నియోజకవర్గంలోని మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాటుసారా వైపు మల్లుతున్నారు. గుడుంబా కేవలం గ్రామాలు పల్లెలు, పరిమితం కాకుండా పట్టణాలకు సైతం పాకింది.సరుకు భారీగా తీసుకువస్తూ అమ్మకాలు జరుపుతున్నారు. ఇదంతా ఎక్సైజ్, పోలీసుశాఖలోని కొందరు అధికారులు, సిబ్బంది కనుసన్నల్లోనే దందా సాగుతుందనే విమర్శలు వస్తున్నాయి. సరిహద్దు ప్రాంతాలే కాకుండా జిల్లా నలుమూలాల గుడుంబా, దేశిదారు అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో జిల్లాలో మద్యం అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడుతుందని మద్యం వ్యాపారులు సైతం చెబుతుండడం గమనార్హం. గుడుంబా, దేశిదారు సరఫరాపై సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టిపెట్టకుండా అడపాదడప దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్టవేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి.ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులు నిద్రావస్థ నుండి మేల్కొని ప్రజలను కాపాడాలని,దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు ప్రజాసంఘాలు కోరుకుంటున్నారు.

# ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు

**-- విధులలో భాగముగా మానవత్వాన్ని చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ**

మహబూబాబాద్: పోలీస్ స్టేషన్ కు పుట్టెడు కష్టంతో న్యాయం చేయమని వచ్చిన వారికీ న్యాయం తో పాటు ప్రేమగా అక్కున చేర్చుకొని మేమున్నామంటూ ధైర్యం నింపి భరోసా కల్పించడం లో మహబూబాబాద్ జిల్లా పోలీసులు ముందుంటారు.అందుకు ఉదాహరణ నేడు నర్సింహుళపేట పోలీస్ స్టేషన్ లో జగిరిన సంఘటన.

శాంతి భద్రతలు పరిరక్షించి ప్రజలకు సేవ చేయడమే కాదు ప్రేమగా అక్కున చేర్చుకొని గాయపడిన శరీరానికి ప్రథమ చికిత్స చేయడం కూడా తెలుసు అని నిరూపించిన మహబూబాబాద్ జిల్లా నర్సింహుళ పేట పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ . జాటోత్ పూల్ సింగ్ తండ్రి బగ్గ 60 సంవత్సరాలు నివాసం వస్రం తండా గ్రామం, నర్సింహుల పేట మండలం అనే వ్యక్తి తన పొలం హద్దు విషయం లో ఒక వ్యక్తితో గొడవ జరిగి కాలు కి గాయమై నర్సింహులపేట పోలీస్ స్టేషన్ కు న్యాయం చేయమని ఫిర్యాదు ఇవ్వడానికి రాగ కాలుకి గాయం అయ్యి రక్తస్రవం అవుతున్న వ్యక్తిని గమనించిన హెడ్ కాన్స్టేబుల్ కృష్ణ పోలీస్ స్టేషన్ లో అందుబాటులో ఉన్న మెడికల్ కిట్ నుండి గయానికి కావాల్సినవి తీసి బాధితునికి వెంటనే ప్రథమ చికిత్స చేసి ఫిర్యాదు స్వీకరించి ధైర్యం చెప్పి హాస్పిటల్ కు పంపించడం జరిగింది. కృష్ణ చేసిన పనిని చూసి నర్సింహుళపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఎస్.ఐ సత్తిష్ అభినందించారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామా యోగ

**పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ మేగా ర్యాలీ**

ఖమ్మం: నేటి ఆధునిక జీవన విధానానికి అలవాటు పడిన ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని. వీటన్నిటికీ సంపూర్ణ పరిష్కారమే యోగా అని వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు యోగా చేయాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, కార్యదర్శి కొండమీద వెంకట్, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు, పాదం యోగా నిపుణులు సంధ్యా తెలిపారు. ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ లో 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్బంగా వాకర్స్ అస్సోసియేషన్ మరియు పాదం యోగ ఆర్గ నైజేషన్ ఏర్పాటు చేసిన ఉచిత యోగ శిక్షణా నేపధ్యంలో ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించేందుకు పెవిలియన్ గ్రౌండ్ నుండి పాత బస్టాండ్ వరకు పెద్ద సంఖ్యలో నడక సాదకులు మరియు కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులతో కలిసి మేగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ. అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపుకుంటారని తెలిపారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట కోసం ప్రతిపాదన చేశారని.ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారని భద్రతా కమిషన్‌లో శాశ్వత సభ్యులుగాఉన్న అమెరికా,ఇంగ్లాండ్,చైనా,ఫ్రాన్స్ , రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడిందన్నారు. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు.జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు.ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుందని. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి భారత ప్రధానికి సూచనల చేసిందని తెలిపారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవం 2015 జూన్ 21న నిర్వహించిందన్నారు. భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌లో నిర్వహించారు. ఆ వేడుకలకు చాలా దేశాలకు చెందిన నేతలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారని. 84 దేశాల నుంచి వచ్చిన నేతలతో పాటు మొత్తం 35,985 మంది యోగా చేసి రెండు గిన్నిస్ రికార్డులను నెలకొల్పారని కొనియాడారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం భారతదేశంలోని, ప్రపంచంలోని నగరాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పాదం యోగ నిపుణులు శోభాదేవి,మమత, అర్వపల్లి నిరంజన్, దామోదర్ రెడ్డి, నర్సింహారావు,రామనాదం, వెంకట్ బాబు, శౌంటీ వెంకట్,అంబాళ్ళ వెంకటేశ్వర్లు,శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, శ్రీకాంత్, రమేష్,మంగ,పద్మ, తోటపల్లి కాశ్వీ, తెలంగాణ పోలీస్ ట్రైనర్ యం.బాబు, తదితరులు పాల్గొన్నారు.

# 5 ఏళ్ల తర్వాత పుట్టింటికి మహిళ..

చంద్రబాబు గెలుపుతో...

ఖమ్మం: ఖమ్మం జిల్లాలో విచిత్ర సంఘటన జరిగింది. ఎన్నికల సమయంలో బెట్టింగ్ కాసి లక్షల్లో గెలుకునే వారు ఉంటారు, కోట్ల రూపాయాలు, ఆస్తులు, సర్వస్వం కోల్పోయే వారిని సైతం మనం చూస్తుంటాం. ఓ వివాహిత ఏపీ ఎన్నికలపై కాసిన పందెం తన పుట్టింటికి ఐదేళ్లపాటు వెళ్లడానికి దారి తీసింది. తాజాగా ఐదేళ్ల తరువాత మరుసటి ఎన్నికల్లో తన ఛాలెంజ్ నెగ్గడంతో పుట్టింటికి వచ్చిన ఆమెకు స్థానికులతో పాటు కుటుంబసభ్యులు ఘన స్వాగతం పలికారు.ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కేశవాపురం గ్రామానికి (పుట్టినిల్లు) చెందిన మహిళ కట్టా విజయలక్ష్మి. 2019 ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు సీఎం అవుతారని విజయలక్ష్మి భావించారు. కుటుంబసభ్యలతో చెప్పగా వారు ఆమె మాట నమ్మలేదు. దాంతో చంద్రబాబు సీఎం అవుతారని విజయలక్ష్మి ఛాలెంజ్ చేశారు. కచ్చితంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని కుటుంబసభ్యులు సైతం పెందెం కాశారు. ఒకవేళ తాను ఓడితే పుట్టింటికి రానని, చంద్రబాబు గెలిచాకే అడుగుపెడతానని విజయలక్ష్మి ఛాలెంజ్ చేశారు. 2019 ఎన్నికల్లో నెగ్గి జగన్ సీఎం కావడంతో పందెం ఓడిన విజయలక్ష్మి గత ఐదేళ్ల నుంచి పుట్టింటికి వెళ్లడం లేదు.2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు. జూన్ 12న ఏపీ సీఎంగా ప్రమాణం సైతం చేశారు. ఈ ఎన్నికల్లో ఛాలెంజ్‌లో తాను నెగ్గడంతో ఐదేళ్ల తరువాత సొంత గ్రామం కేశవాపురం వచ్చారు విజయలక్ష్మి. శపథం నెరవేరడంతో ఐదేళ్ల తరువాత పుట్టింటికి వచ్చిన ఆమెకు గ్రామస్థులు, కుటుంబసభ్యులు ఘనస్వాగతం పలికారు. శపథం నెరవేరడంతో ఆమెను సత్కరించారు. గ్రామంలోకి అడుగుపెట్టిన విజయలక్ష్మి దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం తన పుట్టింటికి వెళ్లారు. ప్రస్తుతం ఈ విషయం ఖమ్మం జిల్లాలో హాట్ టాపిక్ అవుతోంది. విషయం తెలిసిన కొందరు ఇదెక్కడి అభిమానం రా నాయనా అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

# కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమలు
## కేంద్ర మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మూడు కొత్త క్రిమినల్ చట్టాలు భారతీయ న్యాయ్ సంహిత, భారతీయ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అభినయం,ఈ ఏడాది జూలై 1 నుంచి అమల్లోకి రానున్నట్టు కేంద్ర న్యాయ శాఖ సహాయమంత్రి స్వతంత్ర హోదా అర్జున్ మేఘ్వాల్ తెలిపారు. ఐపీసీ, సీఆర్‌పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లలో మార్పు జరిగిందని, తగిన సంప్రదింపుల ప్రక్రియ,లా కమిషన్ నివేదిక ఆధారంగా మూడు చట్టాల్లోనూ మార్పులు చేశామని చెప్పారు. మూడు చట్టాలు కొత్త పేర్లతో అమల్లోకి వస్తాయని, ఈ చట్టాలకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లోనూ తగిన శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇందుకు అసవరమైన శిక్షణను బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ (బిపిఆర్డి) అందిస్తుందని చెప్పారు. జ్యుడిషియల్ అకాడమీలు, నేషనల్ లా యూనివర్శిటీలకు సైతం శిక్షణ ఉంటుందని, దేశంలో క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేసేందుకు ఈ మూడు కొత్త చట్టాలు కీలకమని మంత్రి మేఘ్వాల్ తెలిపారు. కాగా, భారతీయ నాగరిక్ సురక్ష సింహత కింద నేరాల తీవ్రతను బట్టి పోలీసు కస్టడీని 15 రోజుల నుంచి 90 రోజులకు పొడిగించనున్నారు. భారతీయ న్యాయ సంహితలో 358 సెక్షన్లు, ఐపీసీలో 511 సెక్షన్లకు బదులుగా ఉంటారు. బిల్లులో కొత్తగా 20 నేరాలను కూడా చేర్చారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహితలో 532 సెక్షన్లు సీఆర్‌పీసీలోని, 484 సెక్షన్ల స్థానే ఉంటాయి. 177 ప్రొవిజన్లను బిల్లులో మార్పు చేశారు. 9 కొత్త సెక్షన్లు, 39 సబ్ సెక్షన్లు చేర్చారు. భారతీయ సాక్ష్య అభియాన్‌లో 14 సెక్షన్లను మార్చడం, తొలగించడం జరిగింది. ఇందులో 170 ప్రొవిజన్లు ఒరిజనల్, ప్రొవిజన్లు 167, ఉండగా, 24 ప్రొవిజన్లను మార్చారు. రెండు కొత్త ప్రొవిజన్లు, ఆరు సబ్ ప్రొవిజన్లు చేర్చగా, ఆరు ప్రొవిజన్లను బిల్లు నుంచి తొలగించారు. ముఖ్యమంగా మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలకు వ్యతిరేకంగా కట్టుదిట్టమైన మార్పులను కొత్త చట్టాల్లో తీసుకువచ్చారు.

# ఇక స్లీపర్ వందే భారత్



చెన్నై, ప్రయాణికులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ ట్రైన్స్ త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి వందే భారత్ స్లీపర్ ట్రైన్స్ ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్ల కంటే వేగంగా వెళ్లే ఈ రైళ్ల ట్రయల్ రన్ త్వరలోనే చేపడతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు.వందే భారత్ ఎక్స్‌ప్రెస్ స్లీపర్ ట్రైన్స్ ట్రయల్ రన్ పూర్తి చేసుకుని ఇంకో రెండు నెలల్లో పట్టాలు ఎక్కనున్నాయి. స్లీపర్ల ఏర్పాటుతో మెరుగైన సేవలను అందించనున్నారు. మిగతా రైళ్లతో పోలిస్తే వీటిలో మెరుగైన సౌకర్యాలు ఉంటాయని కేంద్ర మంత్రి తెలిపారు.

ఈ నేపథ్యంలోనే వందే భారత్ స్లీపర్ ట్రైన్ల ట్రయల్ రన్ పూర్తి చేసే పనులు వేగంగా జరుగుతున్నాయి . రెండు నెలల్లోనే మొదటి వందే భారత్ స్లీపర్ ట్రైన్ పట్టాలపైకి రానుంది. ఈ రైళ్లను బెంగళూరులోని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేస్తోంది.ఈ సంస్థ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలతో ట్రైన్‌లను అందిస్తోంది. దాదాపు 200 కి.మీ వేగంతో ప్రయాణించేలా ఈ స్లీపర్ ట్రైన్‌లను రూపొందించినట్లు తెలుస్తోంది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ స్లీపర్ ట్రైన్స్ లలో ఏసీ ఫస్ట్ క్లాస్-1, టూ-టైర్ ఏసీ 4, త్రీ టైర్ ఏసీ 11 కంపార్ట్‌మెంట్‌లతో మొత్తం 16 బోగీలతో ఈ రైళ్లను తయారు చేస్తున్నారు. కేంద్రం.. ప్రధాన నగరాలు, పట్టణాల మధ్య ప్రయాణ సమాయాన్ని తగ్గించేందుకు వందే భారత్ రైళ్లను అందుబాటులోకి తెచ్చింది.ఇప్పటికే సెమీ హైస్పీడ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు దేశ వ్యాప్తంగా వివిధ మార్గాల మధ్య సర్వీసులను అందిస్తున్నాయి. మరిన్ని మెరుగైన సదుపాయలు కల్పించడంలో భాగంగా దాదాపు 40 వేల సాధారణ కోచ్ లను అధునాతన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తరహా కోచ్‌లుగా మారుస్తామని కేంద్రం గతంలోనే ప్రకటించింది

# ఢిల్లీలో నీటి సంక్షోభం

న్యూఢిల్లీ, ఢిల్లీ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కుంటోంది. యమునా నదికి నీటి ప్రవాహం తగ్గడంతో నీటి కోసం ఇబ్బందులు తప్పడం లేదు. నీరు దొరకక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఇదే సమయంలో నీటి సరఫరా వ్యవస్థను దుండగులు ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి ఘటనను కొన్ని ప్రాంతాల్లో జరుగుతుండగా ఢిల్లీ జల మంత్రిత్వ శాఖ కీలక చర్యలకు ఉపక్రమించిందినగరానికి వచ్చే పైపులైన్లకు పహారా కాయాలని విజ్ఞప్తి చేస్తూ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసారు. రాష్ట్రంలోని కీలకమైన వాటర్ పైపులైన్ల వద్ద మరో 15 రోజుల పాటు పోలీసు భద్రత పెంచాలని ఢిల్లీ పోలీస్ కమిషనర్ ను కోరుతున్నాను. నగరానికి జీవనాధారంగా మారిన వాటర్ పైప్‌లైన్లను కొందరు వ్యక్తులు దుర్వినియోగం చేస్తున్నారు. దానిని ఆపడం చాలా ముఖ్యం. ప్రస్తుతం నగర ప్రజలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కుంటున్నారని మంత్రి అతిశీ లేఖలో తెలిపారు.ఇదిలా ఉంటే ఆప్ ఎమ్మెల్యేలు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసేందుకు ఆయన నివాసానికి వెళ్లారు. కేంద్రమంత్రి ఆయన నివాసంలో లేకపోవడంతో ఆప్ నేతలు వెనుదిరిగారు. అనంతరం ఎమ్మెల్యే రాఖీ బిర్లా మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో నెలకొన్న నీటి కొరత సమస్యపై కేంద్ర మంత్రి దృష్టి సారించాలని కోరేందుకు వచ్చామని తెలిపారు.మరో వైపు నీటి సంక్షోభం వల్ల ద్వారకా ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎంపీ కమల్ జిత్ ఆప్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ద్వారకా ప్రాంతంలో కనీసం వాటర్ ట్యాంకర్లు కూడా అందుబాటులో లేవని ఆరోపించారు. దీంతో ప్రయివేటు ట్యాంకర్ల యజమానులు ప్రజల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. మానవత్వంతో అయినా మంత్రి అతిశీ సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.

# పోలీసుల మెడకు మునుగోడు ఉపఎన్నిక' ఉచ్చు..

నల్గొండ, సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఉమ్మడి నల్లగొండ జిల్లా పోలీసులను వణికిస్తోంది. మునుగోడు బై పోల్ సమయంలో అప్పటి అధికార బీఆర్ఎస్ కు పోలీసులు అనుకూలంగా వ్యవహరించి పెద్ద మొత్తంలో డబ్బును చేరవేసినట్లు సీట్ విచారణలో బయట పడుతోంది. సీట్ దర్యాప్తు.. బీఆర్ఎస్?కు వంతపాడిన పోలీసు అధికారుల్లో వణుకు పుట్టిస్తోంది. దీంతో మునుగోడు ఉప ఎన్నిక జిల్లా పోలీసుల మెడకు ఉచ్చుగా మారుతోంది. సీట్ విచారణలో వెలుగు చూస్తున్న అక్రమాల మకిలీ జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తానికి అంటుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీట్ దర్యాప్తులో రోజుకో కొత్త అంశం వెలుగులోకి వస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థులకు అనుకూలంగా పోలీస్ పెద్దలు డబ్బులు చేరవేశారని విమర్శలు ఉన్నాయి. ఫోన్ టాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న ఐదుగురు అధికారులు గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పనిచేసిన వారే. ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు 2015లో నల్లగొండ జిల్లా ఎస్పీగా పనిచేశారు. టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు నల్లగొండలో ఓఎస్డి గా పని చేశారు. ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావులు కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు ప్రాంతాల్లో పనిచేశారు. డిఎస్పి ప్రణీత్ రావు.. ఎస్పైగా జిల్లాలో పలు ప్రాంతాల్లో పనిచేశారు. సీఐ గట్టు మల్లు కూడా నల్గొండ జిల్లాలో పనిచేశారు.ఫోన్ ట్యాపింగ్?పై సీట్ చేపట్టిన విచారణలో అనేక విస్తుపోయే అంశాలు వెలుగు చూస్తున్నాయి. అప్పటి అధికార బీఆర్ఎస్?తో అంటకాగినందుకు జిల్లాలో పనిచేసిన పోలీస్ అధికారుల మెడకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఉచ్చు బిగిస్తోంది. ఉన్నతాధికారుల ఓరల్ ఆదేశాలతో అప్పటి అధికార బీఆర్ఎస్?కు రాత్రి వేళల్లో పోలీసులు పెద్ద మొత్తంలో డబ్బును చేరవేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మునుగోడు బై పోల్?లో డబ్బు చేరవేసిన వ్యవహారం బయటపడటంతో అధికారులను చిక్కుల్లో పడేసింది. స్పెషల్ బ్రాంచ్ వ్యవహారాలను పర్యవేక్షించిన డీఎస్పీ ఆదేశాలతోనే తాను డబ్బులు చేరవేసిన వాహనానికి ఎస్కార్ట్ వ్యవహరించిన ఓ కానిస్టేబుల్ వాంగ్మూలం ఇవ్వడం అధికారుల్లో వణుకు పుట్టిస్తోంది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిందితులుగా ఉన్న పోలీస్ అధికారులు అందరూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పనిచేశారు. దీంతో ఫోన్ ట్యాపింగ్?పై దర్యాప్తు చేస్తున్న సిట్.. రెండు నెలల కిందటే జిల్లా కేంద్రంలోని టాస్క్ ఫోర్స్?లో పనిచేస్తున్న ముగ్గురు పోలీసులను విచారించింది. ఇందులో ఒకరి వాంగ్మూలం ఆధారంగా మునుగోడు బైపోల్?లో ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎవరి డబ్బును పట్టుకున్నారు? ఎవరిని బెదిరించి వసూళ్లకు పాల్పడ్డారు? అనే అంశాలపై విచారణ చేపట్టింది. అయితే కానిస్టేబుల్ వాంగ్మూలం పోలీస్ అధికారుల మెడకు చుట్టుకుంటోంది.మునుగోడు ఉపఎన్నికల సమయంలో డబ్బును చేరవేసిన వాహనం ఎవరిదన్న కోణంలోనూ స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం (సిట్) విచారణ జరుపుతోంది. టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా డబ్బు చేరవేత అంశాన్ని లోతుగా దర్యాప్తు చేస్తోంది. డబ్బు తరలింపుకు ఉపయోగించింది. పోలీసు అధికారులు వాహనమా? అన్న కోణంలో విచారిస్తున్నట్లు తెలిసింది. మునుగోడు ఉప ఎన్నికల్లో డబ్బు చేరవేతకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలిస్తే ఫోన్ ట్యాపింగ్ కేసుకు మరింత బలం చేకూరే అవకాశం ఉంది.ఫోన్ ట్యాపింగ్ పాల్గొన్న పోలీసులు జిల్లాలో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. విపక్ష నేతల ఫోన్లతోపాటు రైస్ మిల్లర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గంజాయి వ్యాపారులు, ఇతర పరిశ్రమల యజమానుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లుగా దర్యాప్తు బృందం గుర్తించింది. ఫోన్ ట్యాపింగ్ ఆధారంగా మిల్లర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గంజాయి వ్యాపారులను బెదిరించి కానిస్టేబుళ్లు భారీ అక్రమాలకు పాల్పడ్డారట. అక్రమ దందాలు చేసే రైస్ మిల్లర్ల నుంచి నెలవారీ మామూళ్లు, పేకాట శిబిరాల నిర్వాహకుల నుంచి వసూళ్లు చేసేవారనే ఆరోపణలున్నాయి. రౌడీ షీటర్?తో కలసి టాస్క్ ఫోర్స్ పోలీసులు భూ దందాలు, సెటిల్మెంట్లు చేసినట్లు అధికారులు నిర్ధారించారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సీట్) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఫోన్ ట్యాపింగ్ ఆధారంగా ప్రతిపక్షాల డబ్బు పట్టుకోవడం, వ్యాపారులను బ్లాక్ మెయిల్ చేయడం వంటి అంశాలను ప్రభుత్వం సీరియస్?గా తీసుకుంటే మరిన్ని అరెస్టులు ఉండే అవకాశం ఉంది. అవసరమైతే అప్పుడు పనిచేసిన ఉన్నతాధికారుల అరెస్టులు ఉండే అవకాశాన్ని కొట్టిపారేయలేమని పోలీసు శాఖకు చెందిన ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రోజురోజుకు కొత్త కోణాలు వెలుగు చూస్తుండడంతో అటు పోలీసు శాఖలో, ఇటు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం సృష్టిస్తోంది.

# రిషి సునాక్ కు ఎదురుగాలి

లండన్, బ్రిటన్‌లో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికలు జరిగేందకు వీలుగా ప్రధాని రిషి సునక్ ప్రభుత్వాన్ని రద్దు చేశారు. దీంతో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఒపీనియన్ పోల్స్ వెలువడుతున్నాయి. ఇందులో ప్రస్తుత ప్రధాని రిషి సునక్‌కు ఘోర పరాభవం తప్పదని అంచనా వేస్తున్నాయి. జూలై 4న జరుగనున్న ఈ ఎన్నికల్లో రిషి సునక్ నేతృత్వంలోని అధికార కన్జ ర్వేటివ్ పార్టీ ఈసారి తుడిచిపెట్టుకుపోతుందని మూడు సర్వే సంస్థలు వెల్లడించాయి.తాజా సర్వేలో కైర్ స్టార్మర్స్ లేబర్ పార్టీకి 46 శాతం మద్దతు లభించగా కన్జర్వేటివ్ పార్టీకి 21 శాతం మాత్రమే మద్దతు లభించింది. జూన్ 12 నుంచి 14వ తేదీ మధ్య ఈ సర్వేను మార్కెట్ రీసెర్చ్ కంపెనీ సావంత సండే టెలిగ్రాఫ్ కోసం నిర్వహించింది. కొంతమేరకు ఎన్నికల ప్రచారం ముగిసిన తరుణంలో ఈ సర్వే ఫలితాలు వెలువడ్డాయి. త్వరలో కజ్జర్వేటివ్, లేబర్ పార్టీలు రెండూ తమ మేనిఫెస్టోలతో ప్రజల ముందుకు వెళ్లనున్నాయి.ఇదిలా ఉండగా మే 22న రిషి ప్రభుత్వాన్ని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్తున్నట్లు ప్రకటించారు. రాబోయే బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ విజయానికి దూరమవుతందని తాము నిర్వహించిన సర్వేలు చెబుతున్నాయని సావంత పొలిటికల్ రీసెర్చ్ డైరెక్టర్ క్రిస్ హాప్‌కిన్స్ తెలిపారు. ఈ సర్వేలో 650 మంది సభ్యుల హౌస్ ఆఫ్ కామన్స్‌లో కన్జర్వేటివ్ పార్టీ కేవలం 72 సీట్లకు పరిమితమవుతుందనే అంచనాలు వెలువడ్డాయి. ఇది 200 ఏళ్ల బ్రిటన్ చరిత్రలో అతి స్వల్పం. లేబర్ పార్టీకి 456 సీట్లు వస్తాయని సర్వే తెలిపింది.ఇక బెస్ట్ ఫర్ బ్రిటన్ సర్వేలో ప్రధాని సునాక్ తన సీటును సైతం కాపాడుకోలేరని పేర్కొంది.

బెస్ట్ ఫర్ బ్రిటన్ 15,029 మంది నుంచి అభిప్రాయం సేకరించింది. దీని ఆధారంగా రూపొందించిన నివేదికలో ప్రతిపక్ష లేబర్ పార్టీ 45 శాతం ఓట్లతో అగ్రస్థానంలో ఉంది. ఈ పార్టీకి 468 సీట్లు వస్తాయని వెల్లడించింది.

# ఏరియల్ సర్వేలైన్స్ తో ట్రాఫిక్ నియంత్రణ

హైదరాబాద్, తెలంగాణ రాజధాని, విశ్వనగరం హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య వాహనదాలు నరకం అనుభవిస్తున్నారు. ఇక వర్ష పడితే కిలోమీటర్ ప్రయాణానికి కూడా గంట సమయం పడుతుంది. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్య పరిష్కాఆనికి సైబరాబాద్ పోలీసులు కొత్త విధానం అమలు చేస్తున్నారు. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలు అధిగమించేందుకు గతంలోనూ అనేక ప్రయత్నాలు చేశారు. దీంతో కొంత వరకు ట్రాఫిక్ తగ్గినా పూర్తిగా పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో కొత్త విధానాన్ని అమలు చేసేందుకు సైబరాబాద్ పోలీసులు సిద్ధమయ్యారు.ట్రాఫిక్ నియంత్రణకు ఏరియల్ సర్వేలైన్స్ ద్వారా ట్రాఫిక్ పరిష్కరించనున్నారు.

ఇందుకు అత్యాధునిక సాంకేతిక ఉన్న అడ్వాన్స్‌డ్ డ్రోన్ కెమెరాలను ఉపయోగించాలని నిర్ణయించారు. 100 మీటర్ల రేడియస్‌లో నుంచి డ్రోన్ కెమెరాను ఎగురవేసి ట్రాఫిక్ జంక్షన్ దగ్గర పరిస్థితిని పర్యవేక్షించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడాయేని అంటున్నారు.హైదరాబాద్‌లోని మూడు కమిషనరేట్ల పరిధిలో అత్యంత రద్దీగాఉండే ప్రాంతం సైబరాబాద్ ఐటీ కారిడార్. ప్రతీరోజు ఇక్కడ ట్రాఫిక్ సమస్య సర్వసాధారణం. వర్షం కురిస్తే సమస్య మరింత పెరుగుతుంది. వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నారు. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకే సైబరాబాద్ పోలీసులు ఈ కొత్త డ్రోన్ టెక్నాలజీని వినియోగించనున్నారు. రద్దీగా ఉండే జంక్షన్లను టార్గెట్ చేసుకొని 100 మీటర్స్ రేడియస్ పరిధిలో ఈ డ్రోన్ కెమెరాను ఎగరవేసి ఇది చూపించే విజువల్స్ ఆధారంగా త్వరితగతిన సమస్య పరిష్కరిస్తారు.డ్రోన్ టెక్నాలజీతో ట్రాఫిక్ సమస్యతోపాటు రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా దోహదపడుతుందని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగి వెంటనే ఘటన స్థలానికి త్వరితగతిన పోలీసులు చేరుకునేందుకు ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. డ్రోన్ కెమెరాల ద్వారా ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పోలీసులు వీక్షిస్తారు. ప్రమాదం జరిగిన వెంటనే సంబంధిత పోలీసులను పంపించి ట్రాఫిక్ క్లియర్ చేయడంతోపాటు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తారు. ఇక రోడ్లపై ట్రాఫిక్ సమస్య ప్రారంభం కాగానే సమీపంలోని ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించి క్లియర్ చేస్తారు.

# నాలుగు కుటుంబాలలో ప్రేమ చిచ్చు

హైదరాబాద్: ప్రేమ వ్యవహారం నాలుగు కుటుంబాల్లో విషాదం నింపింది. రెండు వేర్వేరు ప్రాంతాల్లో ప్రేమ పేరుతో జరిగిన దుర్ఘటలు కుటుంబాలను కంటతడి పెట్టిస్తున్నాయి. ఓ ఘటనలో ప్రేమ వ్యవహారం నచ్చలేదని ఓ ఫ్యామిలీపై దాడి చేసిందో కుటుంబం. మరో ఘటనలో పెద్దల విడదీస్తారన్న భయంతో ఆత్మహత్యకు యత్నించిందో జంట. రెండు ఘటనల్లో కూడా పోలీసులు జోక్యం చేసుకొని కేసు నమోదు చేశారు. వరంగల్‌లోని కీర్తినగర్ కాలనీకి చెందిన అద్వాన్ అలీ అదే కాలనీ చెందిన యువతితో కొన్ని సంవత్సరాలుగా ప్రేమ వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారు అయితే యువతి తల్లిదండ్రులకు ప్రేమ వ్యవహారం ఇష్టం లేదు. ఇరు కుటుంబాల మధ్య ఎప్పటి నుంచో పంచాయితీ నడుస్తోంది. చివరకు ఈ మధ్య ఎంబీఏ పూర్తి చేసిన అద్వాన్ అలీ పని నిమిత్తం బయటకు వెళ్లి ఇంటికి వచ్చారు. అప్పటికే కీర్తి నగర్ కాలనీకి చేరుకున్న యువతి తండ్రి తన బంధువులు అద్వాన్ అలీ ఇంటిపై దాడి చేశారు. మారణాయుధాలతో అతన్ని, అతని తల్లిపై దాడికి పాల్పడ్డారు. ఇద్దరినీ తీవ్రంగా గాయపరిచారు. తీవ్ర గాయాలైన అద్వాన్ అలీ, సమీరాను స్థానికులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోటగడ్డ గ్రామానికి చెందిన ప్రవళికకు మూడేళ్ల క్రితం వివాహమైంది. వివాహం జరిగిన కొద్ది రోజులకే భార్యాభర్తలు విడిపోయారు. ఇంటివద్ద ఉంటున్న ప్రవళిక అదే గ్రామానికి చెందిన రవీందర్‌తో మరోసారి ప్రేమలో పడింది. వీరి ప్రేమ వ్యవహారం ఇరు కుటుంబాల్లో తెలియడంతో పెళ్లికి అడ్డు చెప్పారు. కుటుంబాలు అంగీకరించకోపవడంతో... రెండు నెలల క్రితం ప్రవళిక రవీందర్ పారిపోయి శ్రీకాకుళం జిల్లాలో జీవనం సాగిస్తున్నారు. ఇద్దరు కనిపించడం లేదని ప్రవళిక, రవీందర్ తల్లిదండ్రులు బయ్యారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టిన పోలీసులు వారం రోజుల క్రితం శ్రీకాకుళం వెళ్లి ఇద్దరిని పట్టుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. వీరి ప్రేమ వ్యవహారంపై గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ జరగనుంది. పంచాయితీలో తీర్పు అనుకూలంగా వస్తుందో రాదోనని ఆందోళనకు గురైన ప్రవళిక, రవీందర్ ఒకే చోట ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ క్రమంలో ప్రవళిక మృతి చెందగా, రవీందర్ ప్రాణాపాయ స్థితిలో బయటపడ్డాడు. ఆ ప్రయత్నం విఫలమవ్వడం ప్రవళిక చనిపోవడంతో రవీందర్ మళ్ళీ కత్తితో గొంతు కోసుకున్నాడు. రవీందర్ పరిస్థితి విషమంగా ఉంది. అతన్ని కూడా వరంగల్ ఎం.జి.ఎం ఆసుపత్రికి తరలించారు. ప్రవళిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీస్‌లు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# పెట్టుబడి సాయం ఎలా...

హైదరాబాద్, తెలంగాణలో ఖరీఫ పంటల సాగు మొదలైంది. అడపదడపా కురుస్తున్న వర్షాతో రైతుల సాగుబాట పట్టారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు కసరత్తు చేస్తోంది. అయితే భూమి ఉన్న రైతుందరికీ రైతబంధు పథకం ద్వారా పెట్టబడి సాయం అందించింది. ఎకరాకు రూ.5 వేలతో ప్రారంభించి.. గత యాసంగి పంట కాలం వరకు రూ.6 వేల చొప్పన చెల్లింది. అయితే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా పేరుతో రెండు పంటలకు కలిపి రూ.15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది.ఇక రైతు భరోసాను గత ప్రభుత్వలా అందిరికీ కాకుండా వ్యవసాం చేసే రైతులకు ఇవ్వాలని నిర్ణయించింది. ఈమేరకు కసరత్తు చేస్తోంది, ప్రభుత్వ ఉద్యోగలు, ఇన్‌కమ్ ట్యాక్ చెల్లించేవారు, ఎంపీలు, ఎమ్మెల్యేతోపాటు ప్రజాప్రతినిధలకు కూడా రైతు భరోసా ఇవ్వొద్దని నిర్ణయించింది. ఈమేరకు అర్హుల జాబితాను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. వ్యవసాయ భూమి ఉన్నా పంటలు సాగు చేయకుండా కౌలుకు ఇచ్చే యజమానులకు రైతుభరోసా ఇవ్వకూడాదని నిర్ణయించింది. ఈమేరకు త్వరలో రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులతో చర్చించి దుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ఇక రైతు బీమా పథకాన్ని కూడా పంటుల సాగుచేసేవారికే వర్తింపజేయాలని భావిస్తోంది. కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనను 2020 నుంచి రాష్ట్రంలో అమలు చయడం లేదు. దీంతో రేవంత్ సర్కార్. తాజాగా రైతు బీమా అమలు చేయాలని నిర్ణయించారు. ఈమేరకు కేంద్రానికి ప్రతిపాదన పంపించగా అందుకు కేంద్రం అంగీకరించింది. పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. అయితే రుణమాఫీ కూడా అందరు రైతులకు కాకుండా వ్యవసాయం చేసేవారికే వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల రుణాలు మాఫీ చేయొద్దని నిర్ణయింది. ఆగస్టు 15 వరకు రుణ మాఫీ చేస్తామని రేవంత్ ఇప్పటికే పలుమార్లు వెల్లడించారు.

# పాస్ బుక్కులు రేషన్ కార్డులు ఉన్న ఉన్న వారికే రుణమాఫీ

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రూ.2 లక్షల పంట రుణాల మాఫీపై కసరత్తు చేస్తోంది. పంద్రాగస్టులోపు రుణమాఫీ అమలుకు విధివిధానాలు ఖరారు చేయడంలో నిమగ్నమైంది. అయితే పాస్‌బుక్‌లు, రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుని అవి ఉన్న వారికే రుణమాఫీ అమలు చేసేలా తాజాగా ఓ ప్రతిపాదనను అధికారులు ప్రభుత్వానికి సూచించినట్లు సమాచారం. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆదాయపన్ను చెల్లించే వారు, ఉద్యోగులను దీని నుంచి మినహాయించాలని మంత్రిమండలి సమావేశ ఎజెండాలో ప్రతిపాదించినట్లు తెలిసింది. పంట రుణాల మాఫీపై ఈ వారంలో సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించడంతో వ్యవసాయాధికారులు రూ.2 లక్షల వరకు రుణాలు తీసుకున్న వారి జాబితాను బ్యాంకుల నుంచి తెప్పిస్తున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో ఈ జాబితా అధికారులకు చేరనుంది. ఈలోపు రుణమాఫీని ఎవరెవరికి అమలు చేయాలనే దానిపై వ్యవసాయశాఖ వివిధ ప్రామాణికాల ప్రాతిపదికన విస్తృతస్థాయిలో అధ్యయనం చేస్తోందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# కేటీఆర్ తప్పుడు అఫిడవిట్ పై ఫైట్...

హైదరాబాద్: కేసీఆర్ కుటుంబ సభ్యులు ఒక్కొక్కరూ కేసుల్లో ఇరుక్కుంటున్నారు. ఇప్పటికే లిక్కర్ కేసులో తీహార్ జైలులో ఉన్న కవితకు తోడు కేసీఆర్ కు కూడా పవర్ కొనుగోళ్లపై నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్ ఆయన కొడుకు హిమాన్షు వంతు కూడా వచ్చింది. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. కేటీఆర్ ఎన్నిక చెల్లదంటూ కేటీఆర్ పై పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డి, లగిశెట్టి శ్రీనివాస్ లు విడివిడిగా కోర్టుకు పిటిషన్లు దాఖలు చేశారు. ఆయన తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని ఆరోపించారు. అఫిడవిట్ ప్రకారం తనపై భార్య, మైనర్ కుమార్తె మాత్రమే ఆధారపడ్డారని అఫిడవిట్లో కేటీఆర్ పేర్కొన్నారని, గత ఏడాది జులైలో మేజర్ అయిన కొడుకు హిమాన్షు తనపై ఆధారపడలేదని తెలిపారన్నారు. అయితే సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం వెంకటాపూర్ లో 4 ఎకరాలు, ఎర్రవల్లిలో 32.15 ఎకరాలు కొనుగోలు చేసేందుకు హిమాన్షు వరుసగా రూ.10.50 లక్షలు, రూ.88.15 లక్షలు చెల్లించాడని , గత ఏడాది మేజర్ అయిన హిమాన్షుకు ఎవరి ఆర్థిక సహకారం లేకుండా అంత డబ్బు ఎలా వచ్చిందని ఆరోపించారు. అఫిడవిట్లో నిజాలు దాచిన కేటీఆర్ను అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. వాదనల అనంతరం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన న్యాయమూర్తి తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేశారు.వాస్తవానికి లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు బీ ఫామ్ అందుకోవడమే ఆలస్యం నామినేషన్ దాఖలు చేయడం, ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించడమే తరువాయి అనుకుంటే పొరపాటే. నామినేషన్ సందర్భంగా అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ విషయంలో జాగ్రత్త పడకపోతే చిక్కులు తప్పవు. అఫిడవిట్?లో రాసే ప్రతీ అక్షరం, పొందు పరిచే ప్రతీ విషయం ఆ అభ్యర్థిని నీడలా వెంటాడుతాయి. ఏమైనా పొరపాట్లు జరిగితే ఎన్నిక రద్దవ్వడమే కాదు ఆ తరువాత ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా వీలుండదని హెచ్చరిస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం.తాము ఎన్నుకోబోయే అభ్యర్థికి సంబంధించిన అన్ని వివరాలను తెలుసుకోవడం ఓటర్ల హక్కు. అందుకే పోటీ చేసే అభ్యర్థులు తమ ఆస్తులు, అప్పులు, తమపై ఉన్న కేసుల వివరాలను ఎన్నికల అధికారికి ఇవ్వడంతో పాటు మీడియా ద్వార ప్రజలకు తెలపాలన్నది ఈసీ నిబంధన. ఇదే ఇప్పుడు కేటీఆర్ అఫిడవిట్ విషయంలోనూ టెన్షన్ పెడుతోంది. ఒకవేళ ఏదైనా తప్పుడు సమాచారం దాస్తే.. ఆ తరువాత కోర్టు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ పార్టీ నేతలు ఆందోళన చెంతున్నారు.

నామినేషన్ సందర్భంగా దాఖలుచేసే అఫిడవిట్ విషయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని ఎన్నికల సంఘం సూచిస్తోంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు ఎమ్మెల్యేలుగా గెలిచినప్పటికీ, అఫిడవిట్లలో చేసిన కొన్ని పొరపాట్లకు కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. దీంతో ఈ సారి అలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్త పడాలని ఎన్నికల ముందే ఈసీ అభ్యర్థులను హెచ్చరిస్తూ వస్తోంది.ఈ సారి లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు దాఖలు చేసే అఫిడవిట్ల విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం. కఠిన నిబంధనలు విధించిన సంగతి విధితమే. అఫిడవిట్‌లో ఏ ఒక్క కాలమ్‌ను నింపకుండా ఖాళీగా ఉంచవద్దని ఈసీ స్పష్టం చేసింది. అభ్యర్థులు తమపై నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను ప్రజలకు బహిరంగా తెలపాలనే నిబంధన సైతం 2013 నుంచి అమల్లోకి తెచ్చింది కేంద్ర ఎన్నికల సంఘం. నామినేషన్ దాఖలు చేసిన తర్వాత పోలింగ్‌కు రెండు రోజుల ముందుగా స్థానికంగా ఉన్న న్యూస్ పేపర్లు, న్యూస్ ఛానల్స్?లో ప్రకటనల ద్వారా క్రిమినల్ కేసుల వివరాలను ప్రజలకు తెలపాల్సి ఉంటుంది. అది కూడా ఏ ముక్కూ మొఖం తెలియని పత్రికలు, ఛానల్స్?లో కాకుండా ప్రముఖంగా కనిపించేలా మూడు సార్లు ప్రకటనలు ఇవ్వాలి. ఇలా ప్రజలకు అన్ని వివరాలను తెలియజేయకుండా ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టినట్టయితే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసేందుకు లేదంటే గెలిచిన తరువాత అనర్హతకు గురవుతారని ఎన్నికల సంఘం తేల్చిచెప్పింది.ఇప్పుడు కేటీఆర్ వ్యవహారంలో ఒకవేళ తప్పుడు సమాచారం అని తేలితే ఏం జరగుతుందో అని పార్టీ వర్గాలు ఆందోళన పడుతున్నాయి. ఎన్నికల సమయంలో అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్‌లో తప్పులు ఉంటే తర్వాత తిప్పలు పడాల్సి వస్తుంది. 2023లో కొత్తగూడం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుపై హైకోర్టు అనర్హత వేటు వేసింది. 2018 ఎన్నికల సమయంలో తప్పుడు అఫిడవిట్ సమర్పించారని ప్రత్యర్థులు కో ర్టుకు వెళ్లడంతో న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు వెల్లడించారు. తర్వాత ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి శాసనసభ ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి హైకోర్టుకు వెళ్లారు. అభ్యర్థులు ఫారం?26లో అన్ని రకాల వివరాలను పొందుపర్చాలి. ఇందులో ఆస్తి, కేసులు, లావాదేవీల వివరాలు వెల్లడించాల్సి ఉంటుంది. తప్పుడు సమాచారం ఇస్తే న్యాయపరంగా చిక్కులు ఎదుర్కొవాల్సి ఉంటుంది.

# రుణమాఫీ రోడ్ మ్యాప్ సిద్ధం...

హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. రుణమాఫీ సమర్థవంతంగా దీనిని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో రుణమాఫీకి సంబంధించిన సకల సమాచారాన్ని ప్రభుత్వం సేకరించటమే గాక దీనిని పలు కోణాల్లో విశ్లేషించింది. ఈ సమాచారాన్ని త్వరలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ రూపంలో ముఖ్యమంత్రికి వివరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేయనున్నారు. పంద్రాగస్టులోగా ఏ ఒక్క రైతుకూ నష్టం కలగని రీతిలో రుణమాఫీ చేయాలనే దిశలో కసరత్తు చేస్తున్న అధికారులు.. ముందుగానే స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయనున్నారు.రుణామాఫీ మీద కసరత్తు చేసే క్రమంలో తెలంగాణ ఆర్థిక శాఖకు చెందిన ఇద్దరు ఉన్నతాధికారులు.. జూన్ మొదటి వారంలో మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలలో రెండు రోజులు పర్యటించి, ఇటీవల అక్కడ జరిగిన రుణమాఫీపై అధ్యయనం చేశారు. 2019లో మహారాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే షేట్కారీ ఖర్జ్ ముక్తి యోజన పేరుతో ఏకకాలంలో రూ.2 లక్షల లోపున్న రూ. 20,500 కోట్ల రుణాలను రద్దు చేసింది. అలాగే, 2018లో నాటి కాంగ్రెస్ సర్కారు రూ.18,000 కోట్ల రుణమాఫీ చేసింది. ఈ రెండు రాష్ట్రాలలో సహకార శాఖను నోడల్ ఏజెన్సీగా ప్రకటించి, రుణమాఫీ చేశారు. రైతుల పేరుమీదున్న రుణాలను నోడల్ ఏజెన్సీకి బదిలీ చేసి, దానికి ప్రభుత్వం పూచీ ఇచ్చి, నెలనెలా ప్రభుత్వ ఖజానా నుంచి కొంతమొత్తాన్ని బ్యాంకులకు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇక్కడా అదే పద్ధతిని పాటిస్తూ, ఆర్థిక లేదా వ్యవసాయ శాఖను నోడల్ ఏజెన్సీగా ప్రకటించే అవకాశం ఉంది. రుణమాఫీకి సంబంధించి కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకాన్నీ అధికారులు అధ్యయనం చేశారు. తెలంగాణ నుంచి ఆ పథకం లబ్దిదారుల జాబితాలనూ తయారుచేశారు. కష్టాలలో ఉన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తెచ్చిన ఈ పథకం ద్వారా నిజమైన రైతులకు మేలు జరగాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా లేని, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వర్గాలను ఈ పథకం నుంచి మినహాయించాలని అధికారులు సూచిస్తున్నారు. కేంద్రం అమలు చేస్తు?న్న పీఎం కిసాన్ పథకాన్ని దీనికి ఉదాహరణగా వారు చూపుతున్నారు. పీఎం కిసాన్ నియమావళి ప్రకారం.. మాజీ, ప్రస్తుతం రాజ్యాంగ పదవుల్లో కలిగిన వారు, మాజీ, ప్రస్తుత మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కుటుంబ సభ్యులు, మునిసిపల్ కార్పొరేషన్ మాజీ, ప్రస్తుత మేయర్లు, జిల్లా పరిషత్ మాజీ, ప్రస్తుత ఛైర్మన్ల కుటుంబాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఈ ఉద్యోగాల నుంచి రిటైర్ అయినవారి కుటుంబాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల మాజీ, ప్రస్తుత అధికారులు, నెలకు రూ.10 వేలకు మించి ప్రభుత్వ పెన్షన్ పొందేవారు, ఐటీ చెల్లింపుదారులు, ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్ట్‌లు ఈ పథకం కింద సాయం పొందటం వీలుకాదు. ఈ పథకపు నియమావళిని యధాతథంగా అమలు చేస్తే నిజమైన రైతులకు మేలు చేసినట్లవుతుందని కొందరు అధికారులు సూచించారు. తెలంగాణలో పీఎం కిసాన్ సమ్మాన్ లబ్దిదారుల సంఖ్య 32.68 లక్షలుగా ఉంది. ఇక.. తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమున్న అందరికీ మాఫీ చేస్తే రూ.33 వేల కోట్ల నుంచి రూ.38 వేల కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. అదే.. పీఎం కిసాన్ సమ్మాన్ పథకపు షరతులు విధిస్తే సుమారు రూ. 15 వేల కోట్ల వరకు డబ్బు ఆదా అవుతోందని అధికారులు లెక్క తేల్చారు. మరో నాలుగు రోజుల్లో రుణమాఫీకి సంబంధించి ప్రత్యేకంగా మంత్రి వర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో అధికారులు తాము తయారు చేసిన మూడు రకాల రూట్‌మాప్స్‌ను కేబినెట్ ముందు పెట్టనున్నారు. ఈ వివరాలను పలుకోణాల్లో పరిశీలించిన అనంతరం కేబినెట్ రుణమాఫీ విధి విధానాలపై ఒక అవగాహనకు రానుంది.రుణమాఫీకి సంబంధించి వ్యవసాయ, ఆర్థిక శాఖల అధికారులు మూడు రకాల రైతు జాబితాలను రూపొందించినట్లు తెలుస్తోంది. మొదటిదానిలో.. పూర్తిగా వ్యవసాయం మీదనే ఆధారపడి, మరే విధమైన ఆర్థిక వనరులు లేని రైతు కుటుంబాలు, వారికి మాఫీ చేయాల్సిన మొత్తాలను పొందుపరిచినట్లు, రెండవ జాబితాలో పీఎం కిసాన్ నమూనాలో ప్రజా ప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు, ఐటీ చెల్లింపుదారులు, వ్యాపారుల వంటి వారిని మినహాయిస్తూ రుణమాఫీ చేస్తే ఎంత భారం పడుతుందనే కోణంలో జాబితాను తయారుచేశారని తెలుస్తోంది. మూడవ దానిలో ఏ షరతులూ లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేస్తే ఏమేర భారం పడుతుందనే వివరాలతో మూడు జాబితాను రూపొందించారు. రుణమాఫీకి ఒక్కో రైతును విడివిడిగా లెక్కలోకి తీసుకుంటే పడే భారం ఎంత? కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుంటే ఏ మేర భారం పడుతుందనే కోణంలోనూ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఫ్యామిలీని యూనిట్‌గా తీసుకుంటే.. ఇంటిలో ఎందరు రుణం తీసుకున్నా ఒకరికే మాఫీ కానుంది. దీనికి రేషన్ కార్డును ప్రమాణంగా తీసుకుంటే ఎలా ఉంటుందనే కోణంలోనూ అధికారులు ఆలోచిస్తు న్నారు. అయితే.. గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డులు అందరికీ అందలేదు గనుకు కొందరు నష్టపోతారని భావిస్తు న్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని, ఇంట్లో ఒకరి కంటే ఎక్కువ మంది రుణాలు తీసుకొని ఉ ంటే, వారి మొత్తం రుణమాఫీ మొత్తాన్ని రూ. 2 లక్షలకే పరిమితం చేస్తే సరిపోతుందనే కోణంలోనూ అధికారులు యోచిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన డిసెంబరు 7న లేదా సోనియా గాంధీ జన్మదినమైన డిసెంబరు 9వ తేదీని రుణమాఫీకి కటాఫ్ డేట్‌గా తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భావిస్తున్నట్లు సమాచారం. డిసెంబరు 9 నాడే నాటి హోం మంత్రి హోదాలో చిదంబరం తెలంగాణ ప్రకటన చేసిన కారణంగా డిసెంబరు 9 వ తేదీ వైపే ప్రభుత్వం మొగ్గుచూపే అవకాశముందని అధికార వర్గాలు అభిప్రాయపడు తున్నాయి. కేంద్రం అమలు చేస్తున్న పంటల బీమా పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కొనసాగించాలని నిర్ణయిం చింది. ఇందులో చేరాలంటే రైతువాటాగా రూ. 1000 నుంచి రూ. 1500 వరకు చెల్లించాల్సి ఉంది. ఈ ప్రీమి యం ఎక్కువగా ఉందనే గతంలో కేసీఆర్ దీనిని తిరస్కరించటంతో పంట నష్టపోయిన కాలంలో రైతుకు నయాపైసా సాయం అందలేదు. కానీ, ఈ రైతుల వాటా మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున చెల్లించాలని, సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు అధికారులుఏ ఏ జిల్లాలో ఏ పంటలు, ఎంత విస్తీర్ణంలో వేస్తున్నారనే గణాంకాలతో నివేదికలు తయారు చేస్తు న్నారు. దీనివల్ల అకాల వర్షాలు, అనావృష్టి సమయాల్లో పంట నష్టపోతే హెకార్టుకు రూ.35 నుంచి రూ.70 వేల సాయం అందుతుంది.

# ఆగస్టు 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలను సవరించాలని నిర్ణయించింది. ఆగస్టు ఒకటో తేదీ నుంచి వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, స్థిరాస్తుల కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు అమలు చేయనుంది. రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలను సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగానే క్షేత్రస్థాయిలో విలువను అంచనా వేసేందుకు స్టాపులు?రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాచరణ ప్రారనంభించింది. పాత విలువను సవరించి కొత్త విలువను అమలులోకి తెచ్చేందుకు ఉ న్న పరిస్థితులపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. జూన్ 18న అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో ఈ శాఖ అధికారులు ప్రాథమిక సమావేశం నిర్వహించి కార్యక్రమం ప్రారంభిస్తారు.దశలవారీగా పరిశీలన పూర్తిచేసి జూలై 1న కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు ఖరారు చేస్తారు. మండల, జిల్లా స్థాయిలోని కమిటీల పరిశీలన అనంతరం ఆగస్టు నుంచి కొత్త మార్కెట్ విలువలు అమలు చేసేలా స్టాంపులు?రిజిస్ట్రేషన్ల శాఖ ఏర్పాట్లు చేస్తోంది.

### మార్గదర్శకాలు జారీ..

గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల వారీగా మార్కెట్ విలువల సవరణ సందర్భంగా అనుసరించాల్సిన మార్గదర్శకాలను శనివారం స్టాంపులు?రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, సర్వే?లాయండ్ రికార్డ్స్, పురపాలక శాఖ నుంచి సహకారం తీసుకోవాలని సూచించారు.

### గ్రామాల్లో కసరత్తు ఇలా..

జాతీయ, రాష్ట్ర రహదారుల్లో ఉన్న గ్రామాలను గుర్తిస్తారు. అక్కడ వ్యవసాయేతర వినియోగానికి అనువైన ప్రాంతాలు, పరిశ్రమలు, సెజ్‌లు తదితర ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఆయా ప్రాంతాల్లో బహిరంగ భూముల ధరలను లెక్కలోకి తీసుకుని మార్కెట్ విలువ నిర్ణయిస్తారు.భూముల ధరలు క్రమంగా పెరగడం లేదా తగ్గుతుండడాన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తారు. జిల్లా రిజిస్ట్రార్లు, డీఐజీలు ఆ రీతులను గుర్తిస్తారు.వ్యవసాయ భూముల విషయంలో రెవెన్యూ, పంచాయతీ అధికారుల సూచనలు తీసుకుని బహిరంగ మార్కెట్ ధరలపై అంచనాకు వస్తారు.

పట్టణ ప్రాంతాల్లో ఇలా..

ఇక మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో స్థానిక ప్రాంతాలను అనుసరించి విలువను నిర్ధారిస్తారు. వాణిజ్య ప్రాంతాలు, ప్రధాన రహదారుల లాంటి ఏరియాల్లో ఆ ప్రాంతానికి అనుగుణంగా విలువను నిర్ణయిస్తారు. కాలనీలు, అంతర్గత రహదారుల ప్రాంతాలు, మౌలిక వసతులు?అభివృద్ధి చెందిన ప్రాంతాల్లోనూ పాత విలువతో పోల్చి అవసరమైతేనే సవరిస్తారు. పెంపు లేదా తగ్గింపు కూడా చేసే వీలు ఉంది. పురపాలక, నగరపాలక సంస్థల్లో కొత్తగా చేరిన గ్రామాల్లో స్థానిక విలువను బట్టి క్షేత్రస్థాయి ధరలను ప్రతిబింబించేలా సవరణ చేస్తారు. శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్న ఆయా శాఖల నుంచి రావాల్సిన బకాయిలు సమీకరిస్తున్నారు. ఈ క్రమంలో భూముల విలువ పెంపుపైనా దృష్టి పెట్టారు. భూముల విలువ పెంచడం ద్వారా రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఖజానాకు వచ్చే ఆదాయంలో మద్యం మొదటి స్థానంలో ఉండగా, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం తర్వాతి స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలోనే భూముల విలువ పెంచాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. తద్వారా భారీగా ఖజానాకు నిధులు వస్తాయని అంచనా వేస్తోంది.భూముల విలువ పెంపు విషయంలోనూ రేవంత్‌రెడ్డి జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏపీలో 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి మూడు నాలుగుసార్లు భూముల విలువలు సవరించారు. దీంతో ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది కానీ, సామాన్యులకు ఎలాంటి లబ్ధి కలుగలేదు. దీంతోపాటు ల్యాడ్ టైటిలింగ్ యాక్ట్ అమలు కూడా మొన్నటి ఎన్నికల్లో జగన్ ఓటమికి కారణమయ్యాయి.

### విలువ ఉన్న ప్రాంతాల్లో పెంచాలి..

భూముల విలువ పెంపు అంటే .. డిమాండ్ ఉన్న ప్రాంతాల్లోనే పెంచాలి. డిమాండ్ లేని ప్రాంతాల్లో భూముల విలువ పెంచితే అది ప్రభుత్వంపై వ్యతిరేకతకు దారితీస్తుందని నిపుణులు అంటున్నారు. ఇందుకు జగన్ చేసిన ప్రయోగవే నిదర్శనమంటున్నారు. జూన్ 15 లేదా 18న నిర్వహించే కేబినెట్ మీటింగ్‌లో భూముల విలువలు సవరించే అవకాశం ఉందని తెలుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

షెడ్యూల్ ఇదీ..

- జూన్ 18న రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, సర్వే అధికారులో సమావేశం.
- జూన్ 23న మార్కెట్ విలువల సవరణ పూర్తి.
- జూన్ 25న పునః సమీక్ష
- జూన్ 29న కమిటీ ఆమోదం.
- జూలై 1న వెబ్‌సైట్‌లో సవరించిన విలువల ప్రదర్శిన.
- జూలై 20 వరకు సలహాలు, సూచనలు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం.
- జూలై 31న శాఖ వెబ్‌సైట్‌లో కొత్త ధరల అప్‌డేషన్.
- ఆగస్టు 1 నుంచి సవరించిన ధరలు అమలు.

# ల్యాప్‌టాప్ ఒడిలో పెట్టుకుని పనిచేసుకుంటున్నారా.. అయితే జర జాగ్రత్త!

హైదరాబాద్ ;ల్యాప్‌టాప్స్ ఇప్పుడు మన జీవితాల్లో విడదీయరాని భాగమైపోయాయి. ల్యాప్‌టాప్ అంటారు కాబట్టి, దీన్ని చాలామంది ఒడిలో పెట్టుకుని హాయిగా పనిచేసుకుంటూ ఉంటారు. కానీ ఇలా చేయడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు ఉంటాయట. ముఖ్యంగా పురుషుల విషయంలో ల్యాప్‌టాప్ ఒడిలో పెట్టుకోవడం వల్ల వృషణాల ఉష్ణోగ్రత పెరుగుతుంది. అంతేకాకుండా వృషణాలు ఎలెక్ట్రో మ్యాగ్నెటిక్ రేడియేషన్‌కు గురవుతాయి. ఉష్ణోగ్రత పెరుగుదల పురుషుల్లో వీర్యకణాల సంఖ్య, నాణ్యత మీద ప్రతికూల ప్రభావం చూపుతుంది. మిగతా శరీర భాగాలతో పోలిస్తే వృషణాల దగ్గర ఉష్ణోగ్రత రెండు మూడు డిగ్రీలు తక్కువగా ఉంటుంది. ఇందులో ఏ మాత్రం పెరుగుదల కనిపించినా అది పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థ మీద ప్రభావం చూపుతుంది. ఈ విషయంలో ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి. అయినప్పటికీ? ల్యాప్‌టాప్‌లను డెస్క్‌లపైనో, టేబుల్‌పైనో పెట్టి పనిచేసుకుంటే మంచిదని నిపుణుల సలహా.

# రియాసి ఉగ్రదాడి కేసు ఎన్ఐఏకు అప్పగింత

### కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సోమవారం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,: రియాసి ఉగ్రదాడి కేసు విషయంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ దాడి కేసు దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించింది. ఈ ఉగ్ర దాడిపై చట్టవ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన కేసు ఇప్పటికే ఎన్ఐఏ నమోదు చేసిన విషయం విధితమే. ఈ ఉగ్ర దాడి వెనుక పెద్ద కుట్ర ఉందని ఎన్ఐఏ భావిస్తుంది. ఆ క్రమంలో ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తుంది.మరోవైపు ఈ దాడితో సంబంధముందని భావిస్తున్న 50 మంది అనుమానితులను భద్రతా దళాలతోపాటు పోలీసులు ఇటీవల అరెస్ట్ చేసి.. ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ దాడిలో కీలకంగా వ్యవహరించిన ముగ్గురు ఉగ్రవాదులకు సంబంధించిన ఊహా చిత్రాలను పోలీసులు విడుదల చేశారు. నిందితులకు సంబంధించిన సమాచారం అందిస్తే రూ. 20 లక్షల రివార్డ్ అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే.జూన్ 9వ తేదీన జమ్ము కాశ్మీర్ రియాసీలోని శివ ఖోరి నుంచి కాట్రాకు భక్తులతో వెళ్తున్న బస్సుపై ఉగ్రవాదులు ఆకస్మాత్తుగా కాల్పులు జరిపారు. దీంతో డ్రైవర్ వేగాన్ని పెంచడంతో బస్సు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 9 మంది భక్తులు మరణించారు. మరో 33 మంది తీవ్రంగా గాయపడ్డారు.అయితే ఈ ఘటన జరిగిన సమయంలోనే న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవన్‌లో ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేశారు. ఇక ఈ దాడిపై సమాచారం అందుకున్న ప్రధాని మోదీ.. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ఉన్నతాధికారులను ఆదేశించారు.ఇటీవల జమ్ము కాశ్మీర్‌లో వరుసగా ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఆదివారం న్యూఢిల్లీలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఉగ్రవాద దాడులను అణిచివేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు కేంద్ర మంత్రి అమిత్ షా సూచించారు.అలాగే జూన్ 29వ తేదీ నుంచి అమర్నాథ్ యాత్ర ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సరిహద్దులతోపాటు నియంత్రణ రేఖ వద్ద భారీగా భద్రత దళాలను మోహరించాలని ఉన్నతాధికారులను అమిత్ షా ఆదేశించారు.

# భారత్ ఈవీఎంలను హ్యాక్ చేయడం అసలు సాధ్యం కాదు

### ఈవీఎంల పై ఎలాన్ మస్క్‌కి ట్రైనింగ్ ఇస్తాం కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్

న్యూ ఢిల్లీ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల వినియోగంపై బిలియనీర్, వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పందించారు. ఈ క్రమంలో మస్క్ ఆలోచన విధానం అమెరికా సహా ఇతర ప్రాంతాల్లో అమలు చేయవచ్చు. కానీ భారతదేశంలో ఈవీఎంలను మాత్రం హ్యాక్ చేయడం అసలు సాధ్యం కాదన్నారు.అమెరికాలో ఇంటర్నెట్ ఆధారంగా ఓటింగ్ మిషన్లు) పనిచేస్తాయని, ఇండియాలో మాత్రం వీటిని బ్లూటూత్, వైఫై, ఇంటర్నెట్ వంటి ఏ మార్గాల ద్వారా కనెక్ట్ చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఆ క్రమంలో ఈవీఎంలను రీప్రోగ్రామ్ చేయడం సాధ్యం కాదని వెల్లడించారు. ఈ విషయంలో అవసరమైతే ఎలాన్ మస్క్‌కి ట్రైనింగ్ కూడా ఇస్తామని, వీటిని మీ దేశంలో కూడా తయారు చేయవచ్చని చంద్రశేఖర్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# అక్రమాల పుట్టగా మారిన నీట్ పరీక్షను రద్దు చేయాలి

హైదరాబాద్: వైద్య విద్యా ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్ష అక్రమాల పుట్టగా మారిన తక్షణమే రద్దుచేసి తిరిగి నిర్వహించాలని విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు బల్మూర్ వెంకట్, ఎస్ ఎఫ్ ఐ, ఏఐవైఎఫ్, పీ డి ఎస్ యు నాయకులు మహేష్, ధర్మేంద్ర యాదవ్, అరుణ్ లో నీట్ లో జరిగిన అక్రమాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అక్రమాలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి మోడీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలు నిర్వహించే సంస్థను రద్దు చేయాలని కోరారు. నీట్ పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహించుకునేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు నిరసనగా ఈనెల 18న హిమాయత్ నగర్ లిబర్టీ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు స్టూడెంట్ మార్చ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల నివాసాలను ముట్టడిస్తామని తెలిపారు.

# మ్యాచ్ మధ్యలో ఓవర్ యాక్షన్ చేసిన బంగ్లా బౌలర్!

టీ20 వరల్డ్ కప్ 2024లో మ్యాచ్ హెూరాహెూరీగా సాగుతున్నాయి. ఈ రోజు(జూన్ 19) నుంచి సూపర్ 8 మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. అయితే.. గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌ల సందర్భంగా ఓ బంగ్లాదేశ్ బౌలర్ చాలా ఓవర్ యాక్షన్ చేశాడు.

బ్యాటర్‌పైకి గొడవకు దూసుకెళ్లాడు. దీంతో.. ఐసీసీ ఆ బౌలర్‌కు గట్టి షాక్ ఇచ్చింది. నిబంధనలు ఉల్లంఘించినందుకు గానూ అతనికి మ్యాచ్ ఫీజులో ఏకంగా 15 శాతం కోత విధించింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా కింగ్స్‌టౌన్ వేదికగా సోమవారం బంగ్లాదేశ్, నేపాల్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ పేసర్ తంజీమ్ హసన్ సకీబ్.. నేపాల్‌కెప్టెన్ రోహిత్ పౌడేల్‌తో కాస్త దురుసుగా ప్రవర్తించాడు.

నేపాల్ ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో తంజీమ్ వేసిన బాల్‌ను రోహిత్ పౌడేల్ డిఫెన్స్ షాట్లు ఆడుతుండటంతో తంజీమ్ సహనం కోల్పోయి.. అతన్ని ఏదో అన్నాడు. దానికి రోహిత్ పౌడేల్ కూడా ఏదో అనడంతో.. వాట్ హ్యాపెండ్.. వాట్ హ్యాపెండ్ అంటూ అతనికి మీదకి దూసుకెళ్లాడు తంజీమ్. ఈ ఘటనతో ఒక్కసారిగా గ్రౌండ్‌లో వాతావరణం వేడెక్కింది. మ్యాచ్ తర్వాత ఈ ఘటనపై విచారణ జరిగిన ఐసీసీ తంజీమ్‌కు మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమాన విధించింది. ఐసీసీ నిబంధనలలోని ఆర్టికల్ 2.12 ప్రకారం.. అంతర్జాతీయ మ్యాచ్ జరుగుతున్నప్పుడు.. ఆటగాళ్లు, అంపైర్లు, మ్యాచ్ రిఫరీ, ప్రేక్షకులు ఇలా ఎవరితోనైనా దురుసగా, అనుచితంగా ప్రవర్తిస్తే




దాన్ని నేరంగా పరిగణిస్తారు.

ఈ విషయంలో ఆన్ ఫీల్డ్ అంపైర్లు అషన్ రాజా, సామ్ నొగాస్కి.. థర్డ్ అంపైర్ జయరామన్ మదనగోపాల్, ఫోర్త్ అంపైర్ కుమార ధర్మసేన కూడా తప్పు తంజీమ్‌దేనని నివేదిక ఇవ్వడంతో ఐసీసీ తంజీమ్‌పై చర్యలు తీసుకుంది. ప్రవర్తన సంగతి ఎలా ఉన్నా.. ప్రదర్శనతో మాత్రం ఆకట్టుకున్నాడు తంజీమ్ హసన్. ఈ మ్యాచ్‌లో పూర్తి 4 ఓవర్ల కోటా పూర్తి చేసి కేవలం 7 పరుగులు మాత్రమే ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు. ఇంత మంచి ప్రదర్శన చేసినా కూడా అతని బ్యాడ్ బిహేవియర్‌తో అది కనిపించకుండా పోయింది. ఆటతో పాటు కాస్త వినయం కూడా ఉండాలని క్రికెట్ అభిమానులు పేర్కొంటున్నారు. మరి ఈ విషయంలో మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.

# భారత్, ఆఫ్ఘాన్ మ్యాచ్‌కు వర్షం ఎఫెక్ట్.. రద్దయితే, ఎవరికి నష్టమో తెలుసా?

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2024 గ్రూప్ మ్యాచ్‌లు ముగిశాయి. సూపర్ 8లో చోటు దక్కించుకున్న అన్ని జట్ల పేర్లు వెల్లడయ్యాయి. జూన్ 20న మ్యాచ్ జరగనున్న తర్వాతి దశకు చేరుకునే జట్లలో భారత్, ఆఫ్ఘనిస్తాన్ పేర్లు కూడా ఉన్నాయి. ఈ రెండు జట్ల మధ్య ఈ మ్యాచ్ బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లోని కెన్సింగ్టన్ ఓవల్‌లో జరగనుంది. అయితే, ఈ మ్యాచ్‌కు సంబంధించి ఒక బ్యాడ్ న్యూస్ బయటకు వస్తోంది. వాతావరణ శాఖ ప్రకారం, మేఘావృతమై ఉ ంటుంది. వర్షం కూడా పడే ఛాన్స్ ఉందని తెలుస్తోంది.

ప్రస్తుత టీ20 ప్రపంచకప్ ఎడిషన్‌లో వర్షం కారణంగా చాలా మ్యాచ్‌లు పూర్తిగా రద్దు కాగా, కొన్ని మ్యాచ్‌లు ప్రతికూల వాతావరణం కారణంగా ఓవర్లను తగ్గించడం కూడా జరిగింది. ఫ్లోరిడాలో కెనడాతో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దు చేసింది. అయితే, జట్టు తన మొదటి మూడు మ్యాచ్‌లలో విజయం సాధించడం ద్వారా ఎటువంటి సమస్య లేకుండా తదుపరి దశలో చోటు దక్కించుకుంది.

మ్యాచ్ రద్దయితే సూపర్ 8లో నిబంధనలేమిటి?

టీ20 ప్రపంచకప్ 2024లో, గ్రూప్ దశలో మ్యాచ్ ఫలితాన్ని పొందడానికి రెండు జట్లూ 5 ఓవర్లు ఆడడం తప్పనిసరి చేసినట్లే, సూపర్ 8లో కూడా అదే నిబంధన వర్తిస్తుంది. ఇందులో కూడా వర్షానికి రిజర్వ్ డే లేదు. ఇటువంటి పరిస్థితిలో, వర్షం కారణంగా




మ్యాచ్ రద్దు చేస్తే, అప్పుడు భారతదేశం, ఆఫ్ఘనిస్తాన్ జట్లు తలో పాయింట్ పొందుతాయి. ఇది కొందరికి లాభదాయకమైన ఒప్పందం, ఇతరులకు ప్రతికూలమైనదిగా నిరూపించవచ్చు.

భారత్, ఆఫ్ఘనిస్తాన్‌లు ఏ సూపర్ 8 గ్రూప్‌లో ఉన్నాయంటే?

సూపర్ 8 కోసం జట్ల సీడింగ్‌ను ఐసీసీ ఇప్పటికే నిర్ణయించిందని, అందుకే గ్రూప్ దశ స్కోర్‌లను ప్రాతిపదికగా పరిగణించలేదు. ఈ దశలో నాలుగు జట్లను రెండు గ్రూపులుగా విభజించి గ్రూప్ 1లో భారత్‌తో పాటు ఆఫ్ఘనిస్థాన్ కూడా చోటు దక్కించుకుంది. ప్రతి జట్టు తన గ్రూప్‌లో మూడు మ్యాచ్‌లు ఆడాలి. ఆపై రెండు గ్రూపుల్లోని టాప్ 2 జట్లు సెమీ-ఫైనల్‌లో చోటు దక్కించుకుంటాయి.

# ఆ వ్యక్తికి విలువలు, సంస్కారం లేవు.. వెంటనే క్షమాపణలు చెప్పాలి!

పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రవూఫ్ అమెరికాలో ఓ అభిమానితో గొడవపడడం, ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం చకచకా జరిగిపోయాయి. టీ20 ప్రపంచకప్ 2024లో పాక్ పేలవ ప్రదర్శనతో గ్రూప్ దశలోనే నిష్క్రమించడంతో.. అమెరికాలో తన సతీమణితో కలిసి వెళ్తున్న రవూఫ్‌పై ఓ అభిమాని తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో ఆగ్రహించిన రవూఫ్.. ఆ అభిమాని మీదికి దూసుకెళ్లాడు. అభిమాని మీద దాడి చేయబోతున్న రవూఫ్‌ను అతడి భార్య సహా చుట్టూ ఉన్న వాళ్లు ఆపారు.

ఈ ఘటనపై పాకిస్థాన్ వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్ స్పందిస్తూ తన సహచరుడు హారిస్ రవూఫ్‌కు మద్దతుగా నిలిచాడు. 'హారీస్ రవూఫ్‌ను అగౌరవపరిచిన వ్యక్తి పాకిస్తాన్‌కు చెందిన వాడా? లేదా భారత్‌కు చెందిన వాడా? అనేది అప్రస్తుతం. ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఆ వ్యక్తికి విలువలు, సంస్కారం లేవు. ముఖ్యంగా కుటుంబసభ్యుల ముందు ఏ వ్యక్తినైనా అగౌరవపరిచే హక్కు ఎవరికీ లేదు. ఇలాంటి దుర్మార్గపు ప్రవర్తనకు స్వస్తి పలకాలి. ప్రస్తుత రోజుల్లో సహనం, గౌరవం, కరుణ చాలా అరుదుగా కనిపిస్తున్నాయి' అని రిజ్వాన్ ఎక్స్‌లో పేర్కొన్నాడు.

పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది సహా షహీన్ అఫ్రిది, హసన్



అలీ, షాదాబ్ ఖాన్, అహ్మద్ షెహజాద్ కూడా హారిస్ రవూఫ్‌కు మద్దతుగా నిలిచారు. అభిమానులు ఇలాంటి చర్యలకు దిగడం అస్సలు ఆమోదయోగ్యం కాదన్నారు. కుటుంబంతో ఉన్నప్పుడు ఏ వ్యక్తి కూడా ఇతరులతో ఇలా వ్యవహరించొద్దని సూచించారు. పీసీబీ ఛైర్మన్ మొహసీన్ నక్వీ కూడా రవూఫ్‌కు బాసటగా నిలిచారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నమని, ఇలాంటి వాటిని తాము సహించబోమన్నారు. ఈ విషయంతో ప్రమేయం ఉన్నవారు వెంటనే రవూఫ్‌కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఇంటర్వ్యూలకు హాజరైన గంభీర్, రామన్

ఇంటర్వ్యూలకు హాజరైన గంభీర్, రామన్ముంబయి: పురుషుల క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ పదవికి జరిగిన ఇంటర్వ్యూలకు టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్, డబ్ల్యువి. రామన్ హాజరయ్యారు. క్రికెట్ అడ్వైజరీ కమిటీ(సిఎసి) మంగళవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు వీరు హాజరయ్యారు. ఐసిసి టి20 ప్రపంచకప్ ముగిసిన అనంతరం టీమిండియా కోచ్ రాహుల్ ద్రావిడ్ పదవీకాలం ముగియనుండడంతో మాజీ క్రికెటర్ అశోక్ మల్హోత్రా నేతృత్వంలోని సిఎసి కమిటీ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. గౌతమ్ గంభీర్ ప్రత్యక్షంగా ఇంటర్వ్యూకు హాజరుకాగా.. భారత మహిళల జట్టు బ్రాడ్‌కాస్టర్‌గా ఉన్న డబ్ల్యువి రామన్ బెంగళూరునుంచి వీడియో




కాన్ఫరెన్స్‌లో ఇంటర్వ్యూకు హాజరయ్యారు. మల్హోత్రాతోపాటు సులక్షణ నాయక్, జతిన్ పరాంజపే సిఎసి కమిటీ సభ్యులుగా ఉన్నారు. ప్రధాన కోచ్ పదవి రేసులో గౌతమ్ గంభీర్ పేరు దాదాపు ఖరారైనట్లు సమాచారం. బిసిసిఐ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

# కోహ్లీ, రోహిత్ దూరం.. జింబాబ్వే పర్యటనకు వెళ్లే భారత జట్టు ఇదే!

టీ20 ప్రపంచకప్ 2024 ముగిసిన వెంటనే టీమిండియా జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. జూలై 6 నుంచి 14 వరకు కొనసాగనున్న ఈ పర్యటనలో టీమిండియా ఆతిథ్య జింబాబ్వేతో 5 టీ20ల సిరీస్ ఆడనుంది. అయితే ఈ పర్యటనకు టీ20 ప్రపంచకప్ ఆడే సీనియర్ ఆటగాళ్లంతా దూరం కానున్నారు.

కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, సూర్యకుమార్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లకు ఈ పర్యటన నుంచి విశ్రాంతి కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో కుర్రాళ్లకు అవకాశం దక్కనుంది.

ఐపీఎల్ స్టార్లకు పిలుపు..

ముఖ్యంగా ఐపీఎల్‌లో సత్తా చాటిన ఆటగాళ్లతో కూడిన యువ జట్టును జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేయాలని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఐపీఎల్ 2024 సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన నితీష్ కుమార్ రెడ్డి, అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, మయాంక్ యాదవ్, హర్షిత్ రాణా, విజయ్‌కుమార్ వైశాఖ్, యశ్ దయాల్‌లకు టీమిండియా పిలుపు వచ్చినట్లు సమాచారం.

బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ)కు రావాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ కుర్రాళ్లతో పాటు కాస్త సీనియర్ ఆటగాళు అయిన శుభ్‌మన్ గిల్, సంజూ శాంసన్, యుజ్వేంద్ర చాహల్, రింకూ సింగ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్‌లకు కూడా జింబాబ్వే పర్యటనకు వెళ్లే భారత జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది.

గంభీర్ పర్యవేక్షణలో..

కొత్త కోచ్ పర్యవేక్షణలో టీమిండియా ఈ పర్యటనకు వెళ్లనుంది. ప్రస్తుత టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవి కాలం టీ20 ప్రపంచకప్ 2024తో ముగియన్న విషయం తెలిసిందే.

ఇప్పటికే కొత్త కోచ్ ఎంపిక ప్రక్రియను చేపట్టిన బీసీసీఐ.. టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్‌ను ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ గంభీర్ కొత్త కోచ్‌గా ఎంపికైనా.. జింబాబ్వే పర్యటనతోనే బాధ్యతలు తీసుకుంటాడా? లేక ఎన్‌సీఏ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరిస్తాడా? అని తేలాల్సి ఉంది.

వచ్చే వారమే జట్టు ప్రకటన..



జింబాబ్వే పర్యటనకు వెళ్లే 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును వచ్చే వారం ప్రకటించే అవకాశం ఉందని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు.

'వచ్చేవారం జింబాబ్వే పర్యటనకు వెళ్లే జట్టును ప్రకటించనున్నారు. అయితే ఆటగాళ్ల ఎంపిక గురించి చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కొత్త కోచ్‌తో మాట్లాడిన విషయం మాత్రం తెలియదు. కొత్త కోచ్ ఎంపిక ఆలస్యమైతే వచ్చే వారమే భారత జట్టును ప్రకటిస్తారు.'అని సదరు అధికారి వెల్లడించాడు.

కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్..

ఈ పర్యటనకు సీనియర్ ఆటగాళ్లు దూరంగా ఉండనున్న నేపథ్యంలో రుతురాజ్ గైక్వాడ్ సారథ్య బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఏషియన్ గేమ్స్‌లో టీమిండియా ద్వితీయ శ్రేణి జట్టుకు అతనే సారథ్యం వహించాడు. శుభ్‌మన్ గిల్, సంజూ శాంసన్ జట్టులో ఉంటే మాత్రం ఈ ఇద్దరిలో ఒకరు సారథ్య బాధ్యతలు చేపట్టవచ్చు.

ఈ పర్యటనలో తొలి టీ20 జూలై6న, రెండో టీ20 జూలై 7న, మూడో టీ20 జూలై 10న, నాలుగో టీ20 జూలై 13న, ఐదో టీ20 జూలై 14న జరగనుంది.

జింబాబ్వే పర్యటనకు భారత జట్టు(అంచనా)

రుతురాజ్ గైక్వాడ్, రింకూ సింగ్, సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, యశ్ దయాల్, ఖలీల్ అహ్మద్, ఆవేశ్ ఖాన్, మయాంక్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, రవిబిష్ణోయ్, రియాన్ పరాగ్, రజత్ పటీదార్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్

# ఇంటర్వ్యూలో గంభీర్‌ను అడిగిన మూడు ప్రశ్నలు ఇవే! కోహ్లి సంగతేంటి?

రేపటి లోపు టీమిండియా కొత్త కోచ్ ఎవరనే విషయం తేలిపోనుంది. గత కొన్ని రోజులుగా భారత జట్టు కొత్త కోచ్ ఎవరనే ఆసక్తి అందరిలో కొనసాగింది. కానీ ఈ పదవి కోసం మంగళవారం ఇద్దరికి మాత్రమే బీసీసీఐ ఇంటర్వ్యూ నిర్వహించడంతో ఉత్కంఠకు తెరపడింది.

రాహుల్ ద్రవిడ్ వారసుడిగా హెడ్ కోచ్ స్థానాన్ని గౌతమ్ గంభీర్ చేపట్టడం దాదాపు ఖాయమైంది.

అయితే కోచ్ రేసులో గంభీర్‌తో పాటు డబ్ల్యూవీ రామన్ కూడా నిలిచాడు. గంభీర్, రామన్‌ను బీసీసీఐ క్రికెట్ అడ్వైజరీ కమిటీ (సీఏసీ) మంగళవారం తొలి రౌండ్ ఇంటర్వ్యూ చేసింది. అడ్వైజరీ కమిటీలో ఛైర్మన్‌గా అశోక్ మల్హోత్రా, సభ్యులుగా జతిన్ పరాంజపె, సులక్షణ నాయక్‌లు ఉన్నారు. కాగా, వీరిద్దరికి సీఏసీ సులువుగా అనిపించే అత్యంత క్లిష్టమైన మూడు ప్రశ్నలను సంధించింది.

తొలి ప్రశ్న: టీమిండియా కోచింగ్ సిబ్బందికి సంబంధించి మీ ఆలోచనలు ఏంటి?

రాహుల్ ద్రవిడ్ స్థానంలో బాధ్యతలు అందుకునే టీమిండియా హెడ్ కోచ్ పోస్ట్ ఎంతో ఒత్తిడితో ఉంటుంది. జట్టు ఎంపిక, పరాజయాల అనంతరం ఎదురయ్యే విమర్శలను కోచ్‌గా ఎదుర్కోవాల్సి ఉంటుంది. అభద్రతా భావం, బయట నుంచి వచ్చే ఒత్తిళ్లతో ఆటగాళ్లు ఏకాగ్రత కోల్పోకుండా జట్టును కాపాడుకోవాల్సి ఉంటుంది. ఈ కష్టతరమైన సవాళ్ల గురించి గంభీర్, రామన్ అభిప్రాయాలను అడ్వైజర్ కమిటీ తెలుసుకుంది.

రెండో ప్రశ్న: బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో వయసు మీద పడిన ఆటగాళ్లతో భారత జట్టులో పరివర్తన దశను ఎలా ముందుకు తీసుకెళ్తారు? 37 ఏళ్ల రోహిత్ శర్మ, 35 ఏళ్ల విరాట్ కోహ్లి కెరీర్ గురించి సీఏసీ పరోక్షంగా ప్రశ్నించింది. మరి కొన్నాళ్లలో ఈ స్టార్లు ఇద్దరూ రిటైర్మెంట్ తీసుకోవాల్సిందే. అయితే బ్యాటింగ్‌లో టీమిండియా ఇప్పటికీ ఈ సీనియర్లపైనే ఆధారపడింది. కొన్ని మ్యాచ్‌ల్లో యువ ప్లేయర్లు మెరిపించినా,



నిలకడలేమితో తిరిగి పరిస్థితి మొదటికొస్తుంది. రోహిత్-కోహ్లిని మరికొన్నాళ్లు జట్టులో కొనసాగిస్తే యువ ఆటగాళ్లకు ఎక్కువ అవకాశాలు దక్కవు. భవిష్యత్‌పై ప్రభావం చూపుతుంది. అలా అని.. రోహిత్, కోహ్లి వారసులను నిర్ణయించకుండానే వారిద్దరిని తప్పిస్తే అది మరింత ప్రమాదం. ఈ సవాలైన ప్రశ్నను అడ్వైజరీ కమిటీ సంధించింది.

3. మూడు ఫార్మాట్లకు భిన్నమైన కెప్టెన్లు, పనిభారం దృష్ట్యా ఫిట్‌నెస్ ప్రమాణాలు, ఐసీసీ ఈవెంట్లలో భారత్ ట్రోఫీని గెలవలేకపోవడం.. వంటి విషయాలపై మీ అభిప్రాయాలు ఏంటి?

ఇక భారత క్రికెట్‌లో అత్యంత వివాదస్పదంగా మారిన స్ప్లిట్ కెప్టెన్సీ గురించి సీఏసీ ప్రశ్నలు అడిగింది. మూడు ఫార్మాట్లకు భిన్నమైన కెప్టెన్ల కాన్సెప్ట్‌తోనే సారథి బాధ్యతలు కోహ్లి నుంచి రోహిత్ చేతుల్లోకి వెళ్లాయి. ఈ నిర్ణయం జట్టుపై ప్రభావం చూపించింది. ఇక తరుచూ ఆటగాళ్ల గాయాలు, సోషల్ మీడియాలో రోహిత్ ఫిట్‌నెస్‌పై వస్తున్న విమర్శల గురించి అభిప్రాయాలను కమిటీ తెలుసుకుంది. అలాగే సెమీఫైనల్, ఫైనల్లో భారత్ ఓటముల గురించి గంభీర్, రామన్‌లను అడ్వైజరీ కమిటీ విశ్లేషించమని కోరింది.

# చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన!

టీమిండియా మహిళా క్రికెటర్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. మహిళా వన్డే క్రికెట్‌లో వరుసగా సెంచరీలు నమోదు చేసిన తొలి భారత మహిళా బ్యాటర్‌గా రికార్డు నమోదు చేసింది. అంతేకాకుండా భారత్ తరఫున మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్‌గాను గుర్తింపు పొందింది.సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బెంగళూరు వేదికగా బుధవారం జరిగిన రెండో వన్డేలో శతకం సాధించడం ద్వారా స్మృతి మంధానా ఈ ఫీట్ సాధించింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధానా(120 బంతుల్లో 18 ఫోర్లు, 2 సిక్స్‌లతో 136) విధ్వంసకర శతకంతో చెలరేగింది. ఇదే సిరీస్‌లో బెంగళూరు వేదికగానే జరిగిన తొలి వన్డేలోనూ స్మృతి మంధానా(117) సెంచరీ నమోదు చేసింది. అదే జోరును తాజా మ్యాచ్‌లోనూ కొనసాగించింది. ఇది స్మృతి మంధానాకు ఏడో వన్డే సెంచరీ కాగా.. భారత్ తరఫున అత్యధిక వన్డే శతకాలు నమోదు చేసిన మాజీ వుమెన్స్ క్రికెటర్ మిథాలీ రాజ్ రికార్డును స్మృతి మంధాన సమం చేసింది. అయితే మిథాలీ రాజ్ కంటే 127 ఇన్నింగ్స్‌లు స్మృతి మంధానా తక్కువగా ఆడింది.మిథాలీ రాజ్ 211 వన్డే ఇన్నింగ్స్‌ల్లో 7 శతకాలు నమోదు చేయగా.. స్మృతి మంధా 84 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించింది. హర్మన్ ప్రీత్ కౌర్(113 ఇన్నింగ్స్‌ల్లో 5 శతకాలు), పూనమ్ రౌత్(73 ఇన్నింగ్స్‌ల్లో 3 సెంచరీలు), తిరుష్ కామిని(37 ఇన్నింగ్స్‌ల్లో 2 శతకాలు) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ మ్యాచ్‌లో 136 పరుగులు చేసిన స్మృతి మంధానా వన్డేల్లో కెరీర్ బెస్ట్ స్కోర్ నమోదు చేసింది. ఈ క్రమంలో తన వ్యక్తిగత హయ్యెస్ట్ స్కోర్ రికార్డును అధిగమించింది. 2017లో సౌతాఫ్రికా వేదికగా జరిగిన మ్యాచ్‌లో స్మృతి మంధానా 135 పరుగులు చేసింది. తాజా మ్యాచ్‌ల్లో 136 పరుగులతో తన రికార్డును మెరుగుపరుచుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత



మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్లకు 325 పరుగులు చేసింది.స్మృతి మంధానకు తోడుగా కెప్టెన్‌హర్మన్‌ప్రీత్ కౌర్(88 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 103 నాటౌట్) సెంచరీతో సత్తా చాటింది.

## కెప్టెన్సీ నుంచి తప్పుకున్న కేన్ విలియమ్‌సన్

క్రైస్ట్‌చర్చ్: న్యూజిలాండ్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కేన్ విలియమ్‌సన్ తప్పుకున్నాడు. కివీస్ తరపున 91 వన్డేలు, 75 టీ20లకు నాయకత్వం వహించాడు. 2024-25 సీజన్‌కు సంబంధించి జాతీయ కాంట్రాక్టు నుంచి కూడా అతను వైదొలిగాడు. తాజాగా జరుగుతున్న టీ20 వరల్డ్‌కప్ నుంచి గ్రూప్ స్టేజ్‌లోనే న్యూజిలాండ్ నిష్క్రమించిన విషయం తెలిసిందే. చివరి మూడు టీ20 వరల్డ్ కప్స్‌లో న్యూజిలాండ్ జట్టు సెమీస్ వరకు వెళ్లింది. 2021లో ఫైనల్స్ లోనూ ఆడింది. కివీస్ తరపున దాదాపు 350 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అతను.. మూడు ఫార్మాట్లలోనూ క్రికెట్‌ను కొనసాగించనున్నాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**